15-4-44

919

Restored in 1942-43 from a ms of Mackenzie Collection
No 15·4·44 by Sri K. Seshacharlu Temporary Copyists
K. V. Jogayya

మర్తుజానగరు యిలాకా గ్రామాదుల కైఫియ్యతు యిందులో ఆగ్రామాదు
లున్ను దేవాలయములున్ను కట్టించిన సంగతులున్ను వున్నది ~~దానికి మారిన~~
~~పుస్తకమును తెనుగులో వ్రాసి యున్నది.~~
కైఫియ్యతు. మం॥ యులవర్రు, పంతుపానూరు, కోదూరు తాడివర్రు, ఆల
పాడు వ, తురుమెళ్ల, కార్త్రెపూడి పాడు వ, పచ్చల తా॥ సత్తెన
పల్లె — నవంబరు ౨౪ తారీఖు ౧౮౧౦

I శ్రీరాములు

కైఫియ్యతు మౌ॥ యులవర్రు సంతుపానూరు తాలూకె సత్తెనపల్లిస
ర్కారు మర్తుజానగరు యిలాకె రాజా మానూరి వంక్యప్పారావుగారు
యీగ్రామానకు పూర్వం నుంచి యులవర్రు అనే పేరు వున్నది. గజపతిసిం
హాసనస్తుడైయున గణపతి మహారాజు రాజ్యంచేసే వుప్పుడు వీరి ప్రధానుల
యిన గోపరాజు రామన్నగారు, శా॥ ౧౦౬౭ శకమందు బ్రాహ్మణులకు మి
రాశీ వరిజ్ఞాకెములు నిర్ణయించే యడల యీగ్రామాన్ను యాజ్ఞవల్క్యులకోం
డిన్యస గోత్రులయిన మంత్రిప్రాంతి వారికి ఏకభోగంగా మిరాశీ యిచ్చినా
రుగనక మిరాశీ అనుభవిస్తా యీగ్రామములో శ్రీరామలింగస్వామి గోపా
లస్వామివార్లకు దేవస్థానములు కట్టించి స్వామివార్ల ప్రతిష్ఠ చేసినా
రు. వరెడ్డి రెడ్డి వెల్లాంత ప్రభుత్వము జరిగిన తర్వాతను మొగలాయి ప్ర
భుత్వం వచ్చెగనక్కు యీదేవస్థానములకు లక్ష్నాదులు వొత్తే అంతర్పడ్డ
వి. కొండవీటి సీమ సముతుబందీ చేసే యడల యీగ్రామం పవిత్ర

సమయములో దాఖలు చేసినారుగన్క సమయము అమాయి చౌదరు దేశపాండ్యావరం
గా బవయి దినములు అమానీ మామవియ్యతు జరిగెను. ఫ్ల. ౧౧_౭౨ ఫసలీలో
ముత్సద్దీ జాంవగరు సర్కారు జమీందార్లకు పంచిపెట్టే యెడల యీగ్రామం
మారెళ్ళ ~~[illegible]~~ వెంకనన్న మజుందారు గారి వంశములో చేరి చిల్ల
లారుపాంటి తాయి కాలో దాఖలు అయినదిగన్క వెంకనన్న పంతులు అప్పాజీ
పంతులు వెంకట్రామయ్య సోమయాజిగారు అధికారం చేసిన తర్వాత వెంకటకృష్ణ
మ్మగారు ప్రభుత్వములో పూర్వీకమయిన గోపాలస్వామి వారి దేవాలయం
ముఖ్యం పాటి నారప్పు అనే తమ్మ చౌదరి జీర్ణోద్ధారం చేయించి మన్మథనా
మసంవత్సర మాఘశుద్ధ ౧౦ లగ్గా జోన ప్రతిష్ఠ చేయించినాడుగన్క నిత్య
నైవేద్య దీపారాధనల్కు ౙతం॥ మాన్యం యిప్పించి మరిన్ని ౪.౧౨ భూమి వృత్తి
యిప్పించిన యినాములు — వారి జ్ఞాతులయిన మానూరి వెంకటపురము [illegible]
గారికి. పదర వా సంవత్సరములో ~~యిప్పిం~~ గ్రామం వారు తప్పించినారు

2 గన్క యీ గ్రామం పైరో వీటి స్వాంధీనం లక్ష్మీ [illegible] —

౦।౦ పైరో వీంత మాన్యం —

౦౭ = దేవముని దగ్గిర సంగీతం పాడినందుకు యిచ్చిన భాగవతమాన్యం —

౦౭ = సూరు తుమ్మ సోమనన్న గారికి —

౦౭ = చిల్క మర్రి వెంకటాచలాన్క —

౦।౧ = అధరాపురప్పు రెడ్డిబాలుకు —

౧ మూఖ్వారి మానూరి వారికి వున్నయినాములు —

౪౧ = యినాములు యిప్పించి ప్రభుత్వం చేసిన తర్వాత వను [illegible]

నర్సన్న గారు ప్రభుత్వం చేస్తూ వుండగా పైన వ్రాసిన అష్టాజీపంతులు గారి కేష్ఠా
ర్షుడైన వెంకటేశంరావు గారు సన్ ౧౧౮ ఫసలీ... తాయితాసగంపం చుకున్నారు
గనక యీ గ్రామం వెంకటేశం పంతులు గారి వంతులో చేరి సత్యనపల్లి తాలూ
కాలో దాఖలు అయినందున సదరహి ఫసలీలు గాయతున సన్ ౧౨౦౩ ఫసలీవ
రకు ౧౮ సంవత్సరములు ప్రభుత్వం చేసెను—
వెంకటేశ్వరరావు పంతులు గారు వుండే యెడల ౧౧౮౮ ఫసలీలో మహారాజశ్రీ ఖత్తూంష్షి
గారి వారు యీ సర్కారుకు ప్రభుత్వానకు వచ్చి మూడు సంవత్సరములు తాలూ
కా యమాని చేసి తిరిగి వెంకటేశం రావు గారి పరం చేసినారు— తదనంతరం
వెంకటేశంరావు గారి కుమారుడయిన రమణయ్యరావు గారు ప్రభుత్వానకు
వచ్చి సన్ ౧౨౦౧ ఫసలీ ప్రజోత్పత్తి నామ సంవత్సరము మాఘ బహుళ౧౦
బరోజున మజుకూరి మిరాశిదారుడయిన మల్లిపాటి రామన్నపూర్వకము
యిన రామలింగస్వామి వారికి ఆలయం కట్టించి ప్రతిష్ఠ చేసినందున నిత్యనైవేద్య
దీపారాధనలకు — కుం౧॥౦ పొలంమాన్యం యిప్పించిన ౧౨౧౧ ఫసలీ
వరకు ప్రభుత్వం చేస్తూ వున్నారు—
3 శివారు గ్రామం గుడికి తేష్టు ౪౦ పూర్వ అరపంగా నను। కు। వర్తమాన కి॥ కుం॥
౬౪ చా॥ అయిన తుచ్చెళ్లుకు— 3౫౪౭
కిమ్మత్ వారి. లు—
కుం ౧॥౦ —— గ్రామ తంత్రము —
౦॥౽ —— చెరువు కాలువలు—
కుం౧॥— చింతతోపులు౧కి— —

కుం౧ — మర్రిపాటి వెంకటనర్సరాముడు తోటకు — —

కుం౧ — యలమర్తి కొండయ్యకు ——

కుం౧ = మల్లిపూడి వెంకటస్వామి తోటకు — —

౦౨ = మల్లిపాటి రామన్న — —

౦౫ ≡

౦౪ = దాంకలు ౬ కి — —

౦౬ = దవళ్లు ——

౦౨ = చర్మకుంట్లు ౬ కి — —

౧ మునిమవారి దారువు ——

౧ వడ్ల దాని కుంటకి — —

౧ గొండ్ల దాని తుంట — —

౧ మంగలవాని కుంట — —

౧ సాలెకుంట — —

౧ దుగ్గుంట ——

౬ కుత్తుంటివెకి కుప్ప—వా — —

ఇనాం వయులు ——

౦౨ ౹౨

౧౨౦ దేవుళ్లు

౦౧౦ శ్రీగోపాలస్వామి — —

౦౧౦ రామలింగస్వామి — —

౨ సాం॥కాయ మనా నగాని హాని -

౨ - మా॥ [illegible]

౭౪. తతిమ్మా ౨౬ -

... కొంచి వారి యవలయు శాసనం

తూర్పు గా॥ దావ రాశి పుత్తరం బళ్లరాయి అక్కడనుంచి పోగాద
క్షిణంగా యెడవుపు నెళ్ళరాయి అక్కడనుంచి పశ్చిమంగా పోగా యూరు
4 నుగా॥ పెద్ద గుట్ట అక్కడనుంచి పడమరగా పోగా కొండ ....
అక్కడనుం [illegible] అక్కడనుంచి పడమర పోగాదు
... అక్కడనుంచి వుత్తరంగా పోగాను కాలువ మధ్యం అక్కడనుంచి
తూర్పున కొల్లి [illegible] ఉంది అక్కడనుంచి తూర్పు దిబ్బ ఉంది - అక్కడ
నుంచి వుత్తరంగా పోయి తూర్పు రాగాను తిప్పాయి కుంట కలిసెను
సదరహి గా॥ పొలం స్వామివారి ఆలయం పూర్వం అంతర్వేది గనుక
శివరాత్రి లో [illegible] అన్వేకర్తృవి [illegible] కు పూర్వపు మిరాసీ
దారుడయిన అర్చకుడు గా॥ వాడకా పురస్తుడై యుప్పటికిన్ని వుంచుకు
వుండగా సదరహి ఆలయం మళ్లీ పాటి నారప్ప బాగు చేయించి ప్రతి
ష్ఠ చేసినప్పుడు నవీనంగా అర్చకునికి సేవలో అమ్మన మొలుగా పరస్తుడ
యిన నారాయణప్ప బస్వేగా [illegible] లో పై ఖానసు నిత్తి తీసుకుని వచ్చి
నిర్ణయించినారు గన్క యితను నవీనంగా వచ్చి వున్నవాడయినందున
పూర్వోత్తరపు మిరాసీదారుడు కానందున ఇందులకు [illegible] కర్తృత్వ
వియము [illegible] రాయలింగ స్వామివారి అర్చకుడ్నాయి [illegible]

కనేనవీనస్తుడుగనక ఇందుల పూర్వోత్తరము నల్లతెలియలేదు. యీ దేవుళ్లకువుండుకున్న వృత్తులు మాత్రం వీరలు అనుభవిస్తూవున్నారు ఆంశ ౧౮౧౭ సంవత్సరం నవంబరు ౧౫ తేది ఆంగీరస నామ సంవత్సర కార్తీక శుద్ధ ౧౧ ఆదివారము — -

5 నె. [illegible] కైఫియ్యతు. మంకోరు తాడిపర్తి సముతు పొన్నూరు తాలూకే సత్తినేపల్లి సర్కారు ముర్తుజాంనగరు యిలాకే రాజా మానూరు వెంకటపరమేశ్వరావు.

యీగ్రామానకు పూర్వం తాడివర్తి అనే పేరు కల్గి వున్నది. పొంతిలి ల్లారెడ్డి కొడుకులయిన పెదవేమారెడ్డి మొదలయినవారు ప్రభుత్వము చేసిన తర్వాతను అనవేమారెడ్డి ప్రభుత్వానకు వచ్చి వినుకొండ, బెల్లంకొండ కొండవీడు మొదలయిన ౭౨ దుర్గములు పాలన చేస్తూ యీ కొండవీటి సీమలో బ్రాహ్మణులకు ౪౪ అగ్రహారములు ధారా గ్రహీతం చేసినారు. యిందుకు ॥ శ్లోకం॥ తేషాం శ్రేష్ఠతమో రాజా వేమభూపాలసత్తమం బ్రాహ్మణేభ్యశ్చతుశ్చత్వారింశద్గ్రామాన్ దదాత్రమాత॥ త్రయోవంగికువీనేభ్యః ద్రావిడేభ్యశ్చ పంచచ, వెలనాటికులేభ్యశ్చ షట్త్రింశద్గ్రామసత్తమః॥ యిం ప్రకారంగా వెలనాటి వారికి 3 ద్రావిళులకు ౫ వెలనాటి వారికి ౩౬ వెరసి ౪౪ గ్రామములు అష్టభోగసహితంగా అగ్రహారములు యిచ్చినారుగనక యీగ్రామం వెలనాటివారి సంఖ్యలో చేరిన ౩౬ అగ్రహారములలో దిగనక యీతాడిపర్తి అగ్రహారమయిన వయినము.... జమ్మలమడక పుల [illegible]

మసోమయాజులు గారు బహు తపస్సంపన్నులున్ను బ్రహ్మవిద్యాంసు
లున్ను అయివుండురుగనుక అనవేమారెడ్డివారు వీరియందు కరుణించి
మాకు అష్టభోగ సహితంగా వక గ్రామం అగ్రహారము చెయించి యిస్తూవున్నాము
అని కోరుకొమ్మన్నారు గనుక యీ పయిన వ్రాసిన పురుషోత్తమసోమయాజులు
తాడిపత్రి కోరుకున్నారుగనుక। శా॥ ౧౨౦౮ శకమందు దాన ధారాపూ
ర్వకంగాను ధారాగ్రహితంచేసి తామ్రశాసనములు వ్రాయించి యిప్పిం
చినారుగనుక పురుషోత్తమసోమయాజులు వారు సకుటుంబసహి
తంగా అగ్నిహోత్రములతో కూడా వచ్చి యీ స్థలమందు ప్రవే
6 శించినారు. వీరుకోరుకున్న హేతువవల్లనుంచిన్ని కారుతాడిపత్రి
అని నామధేయం వచ్చినది —— సదరహి పురుషోత్తమసోమయా
జులు గారు యీ గ్రామమందు ప్రవేశించి గృహనిర్మాణములు చేసికొ
ని అనుభవిస్తూ గ్రామాన్కు వుత్తరభాగమందు రామలింగస్వామివారి
శివాలయం కట్టించి మరిన్ని గ్రామాన్కు పశ్చిమం శ్రీకేశవస్వామివారి
కి ఆలయం కట్టించి శ్రీస్వామివార్లను ప్రతిష్ఠ చేసి నిత్యనైవేద్య దీపారా
ధనలు జరగగలందులకు యిచ్చిన యినాము -

శ్రీరామలింగస్వామివార్లకు నిత్యనైవేద్య దీపారాధనలు జర్గగలందులకు॥ కుం॥౧
౧ కుం॥
శ్రీకేశవస్వామివార్కి నిత్యనైవేద్య దీపారాధనలు జర్గగలందులకు॥ కుం॥౧-
వెరశి రెండు కుంచాల భూమి యినాము యిప్పించి సదరహి పురుషో
త్తమసోమయాజులు వీరి కుమారులయిన నాగలింగసోమయాజులు వీ
రి సుతులైన వెంకటాద్రి శాస్త్రులు వీరి పుత్రులు పురాంతకావధాని...

వీరి తనయులు వెంకటావధానులు, వీరి కుమారులు వెంకటశాస్త్రులు మొదలు
యునవారు పెదరు పెద్దీలుగా, శాలివాహన శకవర్షంబులు ౧౫ శతాబ్దంవర్కు
రెడ్డి వెడ్డె కర్ణాటక ప్రభువులు ధర్మవంతులు గన్క అగ్రహారం జరిగించినా
రు. అంతటినుంచి మొగలాయి ప్రభుత్వము వచ్చి. మలికి విభురాం పాదు
షాగారు దేశం ఆక్రమించినారు గనక ఆ వ్యవహారములో అగ్రహారపు సంజ్ఞ
తప్పి కోస్తు క్రింద దాఖలు గుడు వల్లను యీ అగ్రహారీకులు అయిన పైన వ్రా
సిన వెంకటశాస్త్రుల వారి కుమారుడు అయిన కోదండరామశాస్త్రుల వారికి
నారాయణప్పగారికి కరిణీకం పాలుదా యజ్ఞర చే యజమానులున్ను
వహారం జరిగించే లాగున హక్కములు ఇష్టుడి చేసినారు గనుక తదారభ్య
తద్వంశజులు అనుభవిస్తూ వున్నారు. యీ కొండవీటి సీమ సముతు
బందీలు చేసే యెడల యీ గ్రామం పొన్నూరు సమితులో దాఖలు చేసిన
7 ముతు అమీలు చౌదరు దేశపాండ్యాలు పరంగా అమాని యీమ మరియ్యాతు జ
రిగించినారు. అప్పుట్లో దేశాన్ని మహత్తైన క్షామం సంభవించినందున యీ
అగ్రహారీకుల దగ్గర వున్న తామ్రశాసనములు వగైరాలు హరించబడ్డవి.
సన॥ ౧౧౭౭ ఫసలీలో యీ కొండవీటి సీమ జమీందార్లకు మారుడు
వంశీగా చెప్పించి పెట్టె యెడల యీ గ్రామం మానూరి వెంకన్న మజుం
దారుగారి వంతులో చేరినది గనక రాజా వెంకన్నరావుగారు అప్పారోపం
తులు వెంకటాద్రినింగారు, వెంకట త్రిష్టనింగారు కుమారులు అయిన నరసా
రావుగారు ప్రభుత్వం చేస్తూ వుండగా వీరికి జ్ఞాతి అప్పారాపంతులుగారి
కుమారులు అయిన శ్రీ వెంకటపేశురావుగారి వంతులో వచ్చి సత్తెనపల్లి తాలూకా

తాలూకా దాఖలు అయినదిగనక — సదరహు సంవత్సరం లగాయతు ఆనందసంవత్స
రం వరకు ప్రభుత్వం చేసిన తరువాత తనకు తమ్ముడు అయిన వెంకటరమణయ్య
గారు యీసంగారు ప్రభుత్వాన్ని వచ్చిన సన్ 1211 ఫసలీ వరకు ప్రభుత్వంచే
స్తూ వున్నారు — ఖమారు — — యినాములు —

కు ౧ స్వామివార్లకు

౧ మానూకివారికి —

—౨ కూచిభొట్లవారికి

౧ పిల్లలమర్రి లక్ష్మీపతి సోమయాజులవారికి —

0/0 గ్రామపురోహితయిన్ని బూరుగల వెంకటరాయునికి

0/0 ప్రత్తేచమట్లన్న —

0ρ0 నయనఘంటం సుబ్బావధానులు —

0/0 యింకొల్లు అప్పయ్య —

౧ జమ్ములమడక వెంకటపాత్రిగారు —

0|0 జమ్ములమడక పెదశేషయ్యకు —

0|0 యాచెన చిన్నశేషయ్యకు —

0/0 యాంచిన వెంకయ్యకు —

0౨= యానంబి నాగన్నకు —

0/—0 యాలచ్చె నన్నకు —

0౨. పెరవలి శేషంభొట్లకు —

౧ మాగాంటి వీరన్నగారికి —

కి మార్యగా మాన్యా గుడి కట్టుకుచ్చళ్లు ౩ ౬

కమిలివారిలు — ౦|౦ గ్రామము కంఠపాలెం సమేతము — —

౦|౦ వనాంతరాలు ౧ కి — —

౦|= ఉత్తరన పల్లివారి తోటకి — —

౦౭= బాకవివారి తోటకి — —

౦/౦ చెరువులు ౧ కి — —

౦|౦= గండూరి తిరువంగళ సోమయాజులు గారికి చెరువు

౦౭— శివమ్మల మడత వారు వేయించిన తోట......

౦౻౦ కొండలమల్లు కుమ్ముల వారు — —

౦౭ — కొంగలమల్లు చెరువు — —

౦/— కుర్పుల వారి యకత — —

౧౻౦ రహదారి డొంకలు వగైరా — —

౧౧|≡ యినాములు —

సీమా చతుర్వల్లి యు శాసనం — —

యీ గ్రామానకు పడమర మొదుకూరి పొలిమేర. పెంబడిన జమ్మి పుట్ట లు వాడ్డు. గ్రామానకు పడమర ఉత్తరడం నుండి వృత్తరమునకు ఆలపాటి పొలిమేర పెంబడి నిరాయి ఉత్తరడనుంచి యీశాన్యమునకు వుమలు ఉత్త రడనుంచి తూర్పు పెదపూడి పొలిమేర నుహుంటు ఉత్తరడనుంచి వుత్తరం

9 వుత్తర పెదపూడి పొలిమేర. పెంబడిని వడ్డెరాయుడి తుంటు ఉత్తరడి నుంచి తూర్పు ఉమ్మడి లూరి పొలిమేర పెంబడిని పుట్టలు ఉత్తరడనుంచిపు

దక్షిణం అమృతలూరి పొలిమేరను పుష్ఠం ఉత్తరంనుంచి, తూర్పు అమృ
లూరి పొలిమేరను వెంబడిన భూమితోంకు. ఉత్తరంనుండి దక్షిణం అమృ
తలూరి పొలిమేరను వెంబడి పుష్ఠలు ఉత్తరంనుంచి తూర్పు అమృత
లూరి [illegible] తురుమెళ్ల తూర్పు పొలిమేర పొద్దు. ఉత్తరంనుంచి తూ
ర్పు తురుమెళ్ల పొలిమేర ఉత్తరంనుంచి దక్షిణం మొంపుర్తి పొలిమేరను వా
మన గుంటుపల్లి. ఆన ౧౮౧౦ సంవత్సరం నవంబరు ౧౩ తేదీ అంగీరస నామ
సంవత్సర కార్తీక శుద్ధ ౧౧ ఆదివారము —

కైఫియ్యతు ఆలపాడు సంతు చేబ్రోలు సర్కారు మృత్యుంజయ నగరు లాయి
కే సత్తెనపల్లి రాజా మానూరి రమణయ్యగారు —

పూర్వం జయనులు ఈ యీ స్థలమందు బహు దినములు నివాసం చేసినారుగను
త ఆ స్థలం దిబ్బగా వున్నది ఉత్తర జంఘ్లమ్మ అనే గ్రామదేవత విగ్రహాలు
మూడు ప్రతిమలు ఆ దిబ్బమీద వున్నవి విగ్రహాలు జంఘ్లమ్మపాడు అనేవాడు
క వున్నది. ఏ దళ పాగ్రాసిన పాటికి తూర్పు పార్శ్వం పావు క్రోసెడు దూరా
న ను పూర్వం జయినులు వుండే ఇప్పుడు వారి యొక్క ఆపలయందలు పూం
డే త్రెదేశమందు జయినులు శిలమై పోయిన తరువాత ను ఆ స్థలమందు
గ్రామం యేర్పడ్డది గనుక ఆలపాడు అనే నామ యేర్పడ్డది — గజపతి సింహా
సనస్థులయిన గణపతి మహారాజు ఉంగారు. శాలివాహనం ౧౦౬౨ శకము మం
దుసమస్తమయిన నియోగులకు గ్రామ కరిణీకపు మిరాశీలు ధారాగ్రహీతం చేసేటం
వ్పుడు యీ ఆలపాటికి వశిష్ఠగోత్రులయిన మాదుమూరి లచ్చిరాజుకు ౧ సం
ప్రతి ౧ ఆగస్త్య గోత్రులయిన దాసపాటి కొనేటి రాజు సంప్రతి ౧ [illegible]

ప్రభులవారికి మిరాశీ నిర్ణయించియిచ్చినారు. తదనంతరం కాకతీయ్యులు
రుద్రదేవమహారాజులుగారు ప్రభుత్వం చేసే టప్పుడు గ్రామానకు యీశాన్య
దిశ వాలయం కట్టించి శ్రీ మల్లేశ్వరస్వామి వారికి స్థలం కట్టించి శ్రీస్వామివా
రిని ప్రతిష్ట చేసిన నిత్య నైవేద్య దీపారాధనల్కు—

౦।।।౦ శ్రీ మల్లేశ్వరస్వామివారికి—

౦।।౦ = శ్రీ వేణుగోపాలస్వామి వారికి — —

౧।।౦ భూమి యినాం యిప్పించినారు — —

వెడ్డొరెడ్డి కర్ణాటక ప్రభుత్వములు। శా॥ ౧౫౦౦ శకం వర్కు జరిగిన తరువాతను
తురకాణ్యం ప్రబలమాయెగనుక సర్కారున మతి బందీలు యేర్పరచి బా
రా మునసబ్దులు చేసే కాలమందు యీ గ్రామం చెర్బోలు సమితిలో దాఖలుచే
సి సమతు అహోబిలు చౌదరు దేశపాండ్యాల పరంగాను వసూలైనవులు అమా
// ని మామూలు విచ్చలతు వాయిదా బాబు దుపహర్బీలో చేసుకుంటూ వచ్చినా
రు. స్ని ౧౧౨౨ ఫసలీలో కొండవీటి సీమ యూడు వంతులు చేసి జమీం
దార్లకు పంచిపెట్టే యెడల యీ గ్రామం యానూరి వెంకన్న మజుందారు
గారి వంతులో వచ్చి చిల్కలూరుపాటి తాలూకాలో దాఖలాయను గన్క
వెంకన్నపంతులు అప్పారాయపంతులు వెంకట్రాయనింగారు, స్ని ౧౧౬౦ ఫసలీ
వర్కు ప్రభుత్వము చేసిన తరువాతను వెంకటకృష్ణనింగారు ప్రభుత్వ
మునకు వచ్చి యిచ్చిన మాన్యములు—

—౦ వీరిరాజబంధువులయిన పత్తి వెంకన్నగారికి— —

౦।౦ నయిషధం సుబ్బయ్యగారికి—

యినాము ఇయిచ్చిన ౧౧౬౧ ఫసలీ లగాయతు సన ౧౧౭౮ ఫసలీ వరకు ౧౮

సంవత్సరములు ప్రభుత్వం చేసినారు. తదనంతరం వీరి కుమారులయినన

రసన్నారావు గారు ప్రభుత్వానస్కు వచ్చి అధికారం చేస్తూ వుండగా ప్రవయి

వ్రాసిన అప్పాజీ పంతులు గారి కుమారులయిన వెంకటేశం రావు పంతులు గారు

కుత్త్యా పెట్టినందున పెళ్లంచి సంవత్సరములో తాలూకా చేరి జూసగడం

చుకునారు గనక యింగ్రావుం వెంకటేశం రావు గారి వంతు వచ్చిన సత్తి

నపల్లి తాలూకాలో దాఖలు అయినందున వెంకటేశం గారు ప్రభుత్వం చేస్తూ

వుండి తాను యిచ్చిన యినాములు —

కు ౧ మాచిరాజు వీరన్నగారికి

కు ౧ వట్టిరాయ వెంగన్న దీక్షితులు గారికి —

౦౧౦ పాతుకూరి క్రిష్ణంబొట్లుగారికి —

౦౨ = పాతుకూరి సోమంబొట్లకు — —

శుభకృత్సంవత్సరములో యుజుకూరి మరాసిదారుడైన మొదుకూరి వెం

కటేశం పూర్వికము యినే శ్రీ మల్లేశ్వరస్వామి వారి ఆలయం జీర్ణోద్ధారం చే

సి పునఃప్రతిష్ఠ చేసినాడుగనుక యీ దేవునికి నిత్యనైవేద్య దీపారాధన

లు జరగగలందులకు యిప్పించిన యినాము —

౦౪౦. శోభకృత్సంవత్సరములో రెండో సత్తుపతి మూజూరి మరాసీదా

రుడయిన ధాన పాటి రామన్న పూర్వీకముయిన వేణుగోపాలస్వామి వారి ఆ

లయం జీర్ణోద్ధారం చేయించి శ్రీవేణుగోపాలస్వామి వారిని పునఃప్రతి

ష్ఠ చేసినారుగనుక యీ దేవుని నిత్యనైవేద్య దీపారాధనలు జ

ములకు యిచ్చిన యినాములు— మొత్తం॥ 3॥।=

యీ యినాములు యిప్పించిన దరపా పసలీలు గాంయదు స॥ ౧౭౦౫ పస
లీ వర్కు అధికారం చేసిన తర్వాత అటుపిమ్మట వీరి కుమారులు యిన్న
రాజా రఘునాయ్రారావుగారు॥ స॥ ౧౭౦౬ పసలీ లో ప్రభుత్వన్కు వచ్చి
స॥ ౧౭౭౭ పసలీ వర్కు ప్రభుత్వం చేస్తూ సదరపా యినాములు జర్గిస్తూ
వచ్చారు— కి మాంర్కు గ్రామం గుడి తెప్పు క్కుళ్ళ— ౪/౫

కిమ్మిడాలు— ౦౹౹౦ గ్రామకంఠం—

౦౹— మాలపల్లె—

౧ చెరువులున్నూయిందుకింటికి—

౦౹౹=తమ్మిరుకుండ్ల చెప్పగ్రామాన్కు వుత్తర భాగమందు త్ర
వ్వించిన గ్రామ చెరువున్నూ—

౦౹౹= చదుల వాండరమణ యిస్త్రీగ్రామాన్కు యీశాన్యం
త్రవ్వించిన చెరువున్నూ—

౦౽౦ గ్రామాన్కు పశ్చిమం బుల్లమ్మపాంటి పరమరనుత్ర
వ్వించిన చెరువున్నూ—

౧ దాంతలు౪కి—

౦౹౹౦ శేష్యానుకురాని చవుడుభూమి—

౦౹= గ్రామాన్కు వుత్తరం తుంమ్మిరుకొండపుతోటయున్నూ—

౦౹= యినాములు—

౧౦॥= గానతతిపూ— 3౪౽—

13 తమయి ఫీ య్యలేఖలు మర్ల బూ ఆంగీరస నామ సంవత్సర భాద్రపద బ॥ ౧౦

అంగారక వారము తా॥ ౧౭ సెప్టెంబరు ౧౮౧౨ సంవత్సరము

14 వైకె పింయ్యలేఖ, ముం, తురుమళ్ల సముతు పానుర్నారు తాలూకే సత్తెనపల్లి యిల్లా

కేరాంజా మాంనూరి వెంకేటర మణ్ణయ్యార్రాంవు గారు.

౧ యీగ్రామం పూర్వం డయిసులు కొండరు తామ పురంవుండెకొన్నిదినములకు

వారు ఖిలముయిపోయిరిగనుక యిప్పటికిన్ని గ్రామానకు దక్షిణభాగ

మందు దిబ్బగా వుండెవున్నది ఆకొండ నుఆజయిన సంబంధమయినట్టి ప్ర

తిమెలు మొదలయినవిచేవ్వు ఆస్థలమందుయిదివరకు మెవరు ప్రత్యక్ష

ముగనకశిలల ప్రతిమెలు నాంలో వాలోలు మొదలయినవి కనుపించుచే

౨ దు యీగ్రామాన్ని పూర్వం నుంచి తురుమెళ్ల అనేపేరు వచ్చి వున్నదిగాని

అన్యనామములు లేవు.

3 పూర్వం రంగజపతి సింహాసనస్థుడయిన గజపతిమహారాజు రాజ్యం చేసేట

ప్పుడు వీరిప్రధానులయిన గోపరాజు రామన్నగారు శా॥ ౧౦౬౦ లోకి

మందు బ్రాహ్మణులకు తరిణికేవ్వు మరాశీలు నిర్ణయించేయెడల యీగ్రా

మానకు కౌండిన్యస గోత్రులయిన తురుమెళ్ల వారికి సగము నున్న శ్రీవత్స

సగోత్రీకులయిన పెంటివారికి వాంతిక భారద్వాజ గోత్రీకులయిన వారి

కి వారికి వాంతికె యీ ప్రకారంగా భాగములు నిర్ణయించినారు గనుక యిది

వరకు అవిచ్ఛిన్నముగా తరిణికేవ్వు మరాశీ అనుభవిస్తూ వున్నారు

౪ తదనంతరం కొండవీడు కర్ణాటక ప్రభుత్వములు జరిగిన పిమ్మట యీ

యీ ప్రభుత్వములు వచ్చినగనుక కొండవీటి సీమ సముతు బంద

డల యీ గ్రామం పానూన్నరు సముతులో చేరినందున కొన్ని దినములు సంతు

ఖమాలు చౌదరు దేశపాండ్యాలపరంగా జమాయిషి జరిగినది —

సన్ ౧౧౨౧ ఫసలీలో ముర్తుజానగరు సర్కారు జమీందార్లకు పంచిపెట్టే

మొదలను మానూరి వెంకటనాయ్నయ జమీందారు గారి అమలంలో చేరినది గనుక

మజ్కూరిలో దేవాలయం కట్టించి వెంకటేశ్వరస్వామి వారి ప్రతిష్ఠ చేసి నిత

్యోత్సవములు జరిగించిన తన్ని నైవేద్య దీపారాధనలకు ౧ పాలం మాన్యము

15 యిప్పించి పరువారు పర్వములయందు సేవలు జరగగలందులకు గ్రామ ఖర్చు

లో యిచ్చేటట్లు నిర్ణయం చేయించి యీ కోవెలలో అర్చకత్వం చేయుటకు భా

రద్వాజస గోత్రీకులయిన పానూర్నరు నారాయణప్ప అనే వైఖానసుండ్ని అ

ర్చకత్వానకు మొకర్రరు చేయించినారు గనుక తదారభ్య యిదివరకు వారే

అర్చన చేస్తూ వుండినారు ——

౬ యీ స్థలాన శిలాశాసనములు స్థలమాహాత్మ్యములు మొదలయినవి ఏవున్నా

నా బాబ్తులు నిల్వ లేదు —

౭ మజ్కూరులో మానూరి వెంకటన్న గారి నాటనుండి వుండుకున్నయినాము

లు ౬ ఆరు కుచ్చెళ్లు యిదివరకు జరుగుతూ వున్నవి - మానూరి వెంకటన్న

గారి నాటనుండి వుండేటున్నయినాములు —

కుం ౹౦ గ్రామపురోహితులు బూరుగుల వెంకటపు దీక్షితులు ——

౧ గొల్లపూడి రామలింగం అవధానులు, సా॥ అనంతవరం వెంకటేశం

గారు యిచ్చినది ——

౦॥౦ సముద్రాల రంగాచార్యులు, సా॥ బందరు వెంకటేశం గారు యిచ్చినది —

౧ గోవిందత్రిసివాసులు సా॥ మామిళ్లపల్లికి వెంకటకృష్ణయ్యగారు యిచ్చినది —

౦ మా... ఉప్పరులో కాపురం వున్నమానూరు ... య్యనాగయ్యగారివి —

౧ మాం.రు... పంనష్ఠి నుష్ఠి రుజాదా సా॥ తెలగలు ఆరుతుచ్చళ్లు యిదివర్కు జరుగుతున్నది

౫ యీప్రకారంగాయినామును యిప్పించిప్రభుత్వంచేసేయడల నున్న ౧౧౿ కు

సవీలోన రసన్నిగారు నున్న ఒప్పు శ్రీమంతులుగారి కుమారుడయిన వెంకటవేశం

గారున్న తాలుం తాచెరి సగంపంచుకునాన్ని రుగనుక యీగ్రామం వెంకటవేశం

గారికుమారుడు రమణయ్యరావుగారి ప్రభుత్వము జరుగుతూవున్నది —

౬ మజుకూరులో వుండుకున్న పొలంతుచ్చళ్లు ౩౪॥కి

౦ ఈమాన్యాలు దేవుడి మాన్యం కిందను —

౦॥౬ వసంతోత్సవాలు నకి — —

౦॥౦ మాటచెరువు — —

6 ౦॥౦ గ్రామకంఠము —

౦॥౦ దాంతలు ౪ కి —

౦౩= బావి —

౦౩౨— బాకిరేవు చెరువు —

౦౩౨— కాడు —

౦౩౨ మాలపల్లి — ॥మొ॥ ౧౧|౦ — —

తూర్పుదిక్కుకు యీశాన్యములను తాడిపర్తి ఉమ్మడితలారు. తూడిపిన

సూర్యచంద్రాదులు చెక్కిన రాయి వున్నది. ఆ గోడ యుభాగమందునను

నాదయుగుండు, తూర్పు ఒప్పుతలారు యడమర్రు తూడిపికి ఒకం...

తనానియిగుంట, తొప్పొనిగుంట, మీదుగా దక్షిణం తునుబునుతెంబడి రాగా
నైరుతిమూలను యులవర్రుమొంపర్రు కూడలిని రాయి వత్తపెట్టున్నది. అక్క
డనుంచి మొప్పర్రు పాలిమేర వెంబడి పోగా మాతిపాటెంతూరర్రు ఖరిపాలి
మేరరాయి మీదుగా తాగాను వాయువ్య మూలను తాడిపర్రు మొంపర్రు
కూడలిన పోతాబత్తునిగుంటవద్దు అక్కడినుంచి తాడిపర్రు పాలిమేర
నుపోగాను తాగపాటితెనులవెంబడి యీశాన్యపు మూలరాతికాడికివా
ద్దు. యీప్రకారం హద్దులు వున్నవి. ఆ న॥ ౧౮౧౭ సంవత్సరం నవంబరు తే
దీ ౧౫ అంగీరస నామ సంవత్సర కార్తీక శుద్ధ ౧౧ శ్రీ ...
17 కైఫీయత్తు. మం॥ కారెంపూండిపాడు సంతువానూరు తాలూకె సత్తెనేప
ల్లి సర్కారు ముర్తుజానగరు రాజా మానూరి వెంకటరమణయ్యారావు గారు—
ప్రస్తి(?) శ్రీ జయాభ్యుదయం శాలివాహన శకవర్షంబులు ౧౭౩౯ అగునేటి ఆనం
ద నామ సంవత్సర వైశాఖ బహుళ ౩౦ సోమవారం సూర్యోపరాగ పుణ్యకా
లమందు కృష్ణాతీరమందున జనన్నలగడ్డ అనన్ని బాపన్నగారి పుత్రుడయి
న మూర్తిభట్లుగారికి యిజ్జం చారులయినవి మహారాజశ్రీ మానూరి వెంక
టాండలరాయలుగారి పుత్రులయిన వెంకటన్న పంతులుగారు సంతునాదం
డ్లపాడు వీగ్రామందులలో కారెంపూండిపాడు అనే గ్రామం అయిదువరవా
ల తుశ్రోత్రియంగా అగ్రహారంగ్రామమిరాసి తో కూడా దాన పత్రిక వ్రాయిం
చి యిప్పించి నడిపించినారుగనుక అనుభవిస్తా వున్నాపెమ్మట తద్భ్రాత్రు
పుత్రులయిన మానూరి వెంకట్రాయునింగారు ఆప్రకారంగానే జరిగించిరి
గనుక యీమూర్తిభట్లుగారు అగ్ని హోత్రయం చేసుకునేని తృత ...

సుస్థానములు జరుపుతుంటూ వున్న మీదట యీ మూర్తిం స్వామయా
జులు గారు పరలోకగతుడాయెను యీయన తేమ కుమారుడుయిన విశ్వేశ్వ
ర స్వామయాజులు వారు వేద శాస్త్ర శ్రౌత జ్యోతిష విద్వజ్జ్ఞన మంత్రాంగప్ర
బల్తై సంస్థానములో ఆస్థాన పూజిత ప్రాబల్యులై లౌకికవైదిక ప్రబల
మై జరుపుతుంటూ వున్నంతలో యీయన అన్నతమ్ములయిన రాజామా
నూరి వెంకటకృష్ణమ్మ బహదురు గారున్ను బాలప్రతి చేసి ఆందో
ళికాశ్వ బవాయమానములు యిప్పించి పూర్వులు జరిపినట్లుగానే అగ్రహా
రపు దానపత్రిక వ్రాయించి యిప్పించి నడిపిస్తూ వుండిరి. అందుపిమ్మ
ట రాజా వెంకటకృష్ణమ్మ గారి దారకతనంలో అప్పాజీ పంతులు గారికు
మారులయిన మానూరి వెంకటేశం పంతులు గారు సంతుమాగోలి గ్రామా
దుల వ్యవహారం విచారిస్తూ వున్న అగ్రహారం గ్రామ సనదు విశ్వేశ్వర సోమ
యాజుల వారి పేరను, ఫ్లో ౧౨౫- యిరువది అయిదు వరహాలకు వృషనా
మ సంవత్సర వయిశాఖ శుద్ధ ౧౫ ల రోజున వ్రాయించి యిప్పించినారు. దేశ
పాండ్యాలు అయిన బలభద్రపాత్రుని. అప్పన్న గారు యీ గ్రామానికి మిరా
సీ దానపత్రిక, శా॥ ౧౬౭౭ అగు నేటి యువనామ సంవత్సర వైశాఖ శుద్ధ
౧౫ ల రోజున విశ్వేశ్వర సోమయాజుల గారి పేరను వ్రాయించి యిప్పించినా
రు గనుక మిరాశీల వాజమాలతో కూడా అగ్రహారీకులు అనుభవిస్తూవుం
డి అంతట రాజా మానూరి వెంకటకృష్ణమ్మ గారి కుమారులయిన మానూరి వెం
కటేశం గారున్ను తాలూకా పంచుకున్న మీదట యీ భాగం వెంకటేశంగా
రి భాగంలో వచ్చినది గనుక తమ పూర్వులు జరిపించిన ప్రకారంగానే ఫ్లో ౧౨౫

యిరువదిన్ని ~~[illegible]~~ వరహాలకు శ్రోత్రియం చేసి రిజు నిర్ణయించేసి
తిమ్మేశ్వరస్వామియాజులుగారి పుత్రులయిన మూర్తిస్వామియాజులుగా
రి అన్నకుమారులయిన రామేశ్వరస్వామియాజులుగారి పేరను దానపత్రి
కవ్రాయించి యిచ్చిరి. శా. ౧౨౦౧ అగునేటి శార్వరి సంవత్సర శ్రావణ బ॥
౧౦ రోజున యిప్పించడమయినది. దేశపాండ్యా అయిన పాత్రుని చిననర్సప్ప
గారు పూర్వప్రకారంగానే మిరాశీ దానపత్రికె, శకం ౧౨౦౮ అగునేటి
శుభకృత్ నామసంవత్సర శ్రావణ బహుళ ౧౩ లు రోజున వ్రాయించియి
ప్పించినారు. ఘూనూరి వెంకటేశం గారి పుత్రులయిన రాంబాయమను
రి రమణయ్యారావుగారు ఆప్రకారంగానే జరిగిస్తూ వున్నారు గనుకయీ
మూర్తిస్వామియాజులుగారున్ను రామేశ్వరపుస్వామియాజులుగారికు
మారులయిన వెంకటనరసింహస్వామియాజులుగారున్ను మిరాశీలవా
జమాలతో కూడా అనుభవిస్తూ వున్నారు. శా. ౧౨౩౪ అగునేటి అంగీ
రస నామసంవత్సర ఆశ్వయుజ బహుళ ౧౨ స్థిరవారము అగ్రహార
మయిన ౧ కౌరెంపూడిపాడు గ్రామం ౧కి గ్రామశీమాంచివాన్ని యీగ్రామా
న్ని యీశాన్యభాగమందున. వష్టి చెరుకూరు. ముయ్యూన్నిరు కూడవి
న జానాలగెడ్డ దక్షిణామూర్తిస్వామియాజులుగారు వేయించిన తూం
పచివాన్ని అకేడనుంచి తూర్పుముఖమయినడవగా పవి చింతలకుంట
పడియచివాన్ని అకేడనుంచి ఆగ్నేయముఖముగా వుయ్యూన్నిరి చెరువు
దాటి దక్షిణముఖముగాపోగా ముయ్యూన్నిరు. హద్దియర్ల. కూడవి, యుం
ష్ఠాయితుంటు, పడియం, శంఖచక్రాంకితమయిన యర్ర, రాతికుంటుచి

19 వాని అక్కడనుంచి పడమటి ముఖముయి నడవగా కోవావుర్ల చెరువుదా
టినై రుతి ప్రదీచి ముఖముయి నడవగా కొల్లివర్ల, మల్లారి, తూడవి రా
ళ్లకుంటు చివాని అక్కడి నుంచి వుత్తరముఖమై నడవగా, మల్లారి మం
గిపురం, తూడవి యర్రరాతి కుంట పడియచివాని అక్కడనుంచి వుత్తరము
ఖమై నడవగా వంగిపురం చెరువు దాటి వుత్తరముఖమై నడవగా సొపాటిచె
రువు లో పిల్లకుంట చివాని అక్కడనుంచి పడమటి ముఖమై నడవగా
మూలకుంట చివాని అక్కడనుంచి వుత్తరముఖమై నడవగా వంగిపురం
చెరుకూరు. తూడవి చివాని అక్కడి నుంచి వుత్తరముఖమై నడవగా మా
లకుంట తెల్లపుష్ప ~~కుంట~~ పొద చివాని అక్కడి నుంచి తూర్పు ముఖమై నడవ
గా జమ్మికుంట వడియచివాని అక్కడనుంచి తూర్పు ముఖమై నడవ
గా లంజచెరుకూరు చెరువు దాటి పోగా మంగలకుంట వడియచివాని
పోగా ఈశాన్య మూలను సోమయాజులు గారి పేరను వేయించిన తూడ
వి పెద్దకుంట చివాని ఏతేషాం మధ్యవర్తి క్షేత్రం॥ స్వదత్తా ద్విగుణంపు
ణ్యం పరదత్తానుపాలనం పరదత్తాపహారేణ స్వదత్తా నిష్ఫలం భవేత్॥
స్వదత్తాం పరదత్తాం వా యోహరేత వసుంధరాం షష్టి వర్ష సహస్రాణి
విష్ఠాయాం జాయతే క్రిమిః॥ శా ౧౮౧౨ సంవత్సరం। ది ౧౬ తేదీ అంగిర
సనామ సంవత్సర కార్తీక శుద్ధ ౧౧ ఆదివారం —
20 జైష్ఠి ఒప్పుతు।ము॥ పచ్చల తాడిపర్రు సంతు పున్నూరు వుర్ల జూనగ
రులావారికే సత్రెనె పల్లి॥ యీ గ్రామంలో పూర్వం తాడిపర్రు అనే నామం
కలిగి తదనంతరం రవ్యుసానలపని చేసే కంసాలులు వచ్చి యీ గ్రా[illegible]

నివాసం చేసి పచ్చలసానబట్టి యీలాగున కొన్ని దినములు జరిగినందున
బహుదేశములనుంచి పేరుపడి పచ్చలతాడి పర్రు అని యీగ్రామానకు పే
రువచ్చినది. గజపతిసింహాసనస్థుడయిన గణపతియమహారాజులుంగారుప్రభు
త్వమందు వీరి ప్రధానులయిన శ్రీ పరాజు రామన్నగారు, శా॥ ౧౦౬౭ శ
కమందున గు రక్తాక్షి సంవత్సరమందు బ్రాహ్మణులకు మిరాశి సనదులు
వ్రాయించి యిచ్చేయెడల యీ పచ్చలతాడిపర్రుకు కౌండిన్యస గోత్రులు
అయిన శింగంపల్లివారి సంప్రతి గవెరశి రెండు సంప్రతులవారికి ఆరు
వేలవారికి మిరాశీ నిర్ణయించి నారుగనుక గ్రామస్థులు యీ గ్రామంలో
బ్రాహ్మేశ్వరస్వామివారిని లింగమూర్తిని ప్రతిష్ఠచేసి ఆలయంకట్టించి
నారు, శ్రీ గోపాలస్వామి వారిని ప్రతిష్ఠచేసి ఆలయంకట్టించినారు. వ
డ్డె రెడ్డి కర్ణాటక ప్రభుత్వములు జరిగిన తర్వాతను మొగలాయిప్రభు
త్వములు జరిగే యెడల యీ కొండవీటి సీమ సముతుబందిలు చేసే యె
డల యీగ్రామం పొన్నూరు సముతులో చేర్చి యీగ్రామానకు దాసరి
సింగం ఆనెనాడు అనే తమ్మవారిని చౌదరీగా నిర్ణయించినారుగనుక సము
తు ఉమీలపురంగా గ్రామం మొకాసా చౌదరీ తరణాలను బావారికింద
ను ఆ మామ్మూలీ మామ్మలియ్యతు జర్గించే యెడల దేశానకు మహత్తైనక్షా
మం సంభవించినందున గ్రామంలో పున్నాదేవస్థలములకు అర్చనాదులు
జరుగక అంతర్బాపద్ధవి॥ సౌ॥ ౧౧౭౨ ఫసలీలో కొండవీటి సీమ జమీం
దార్లకు మామ్మూలియంతులు చేసి పంచిపెట్టే యెడల యీ గ్రామం పొన్నూ
రు సముతు ౧౦ గ్రామములు. వెంకన్న మజుందారుగారి వంశములో వచ్చి

చిల్లలాంరి పాటి తాలూకాలో దాఖలు అయినందున లేదార్ల వెంకన్నగా
రు. అప్పాజీ పంతులుగారు, వెంకట్రాయనిగారు, వెంకటపుత్రపల్లె సింగారు ప్ర
భుత్వములు చేసిన తర్వాతను. వెంకటపతిపల్లె సింగారి కుమారుల్లు అయినసర్వ
నగారు ప్రభుత్వంచేస్తూ వుండగా వెంకటేశంగారు తాలూకా చేరిసగం
గా పంచుకునే మొదలు యీ గ్రామం నియమోలు వంతులుతో దూరివు
గాలో చేరి పదునాలుగు వుం ల్లో కలిపి సత్తెనపల్లి తాలూకాలో దాఖ
లు అయినది గనుక విళంబి సంవత్సరం మొదలుకుని ఆనంద సంవత్సరం వరకు
అధికారం చేసిన తరువాతను వెంకటేశంగారు ఆ సంవత్సరమందే ప్రభుత్వా
నకు వచ్చి ఆ గ్రామంలో వుండుకున్న దేవాలయములు శిలపడి వున్నవి గను
క గ్రామస్థులు పింగళ నామ సంవత్సరమందు వేణుగోపాల స్వామి వారి ఆ
లయం జీర్ణోద్ధారం చేయించిన దున్న యీ స్వామి వారికి నిత్య నైవేద్య దీపా
రాధనలకు. కుం॥ మాన్యం యిప్పించి మరిన్ని క్రోధన సంవత్సర ఫాల్గుణశు
ద్ధ ౧౫ మిది గ్రామస్థులు పూర్వోత్తరమయిన బ్రహ్మేశ్వరస్వామి వారి ఆల
యం జీర్ణోద్ధారం చేయించి సంప్రోక్షణ చేసినందున యీ దేవునికి నిత్య
నైవేద్య దీపారాధనలకు॥ కుం. మాన్యం యిప్పించి. సన్ ౧౨౨౧ ఫసలీ వర
కు ప్రభుత్వం చేస్తూ వున్నారు॥ శ్రీ స్వామి వారి అర్చకులు శ్రీ వేణుగోపాల
స్వామి వారికి శ్రీనివాసులు రంగాచార్యులనే వైఖానసుడు శ్రీ బ్రహ్మేశ్వర
స్వామి వారికి వల్లూరి శరభన అనే తపోధరుడు గ్రామకేంద్రంమే
భైరవుం చవల్లు. ఆన ౧౮౧౨ సంవత్సరం. డి. ౧౫ తేది ఆంగీరస నామ సంవ
త్సర కార్తీక శుద్ధ ౧౧ ఆదివారం॥ స్వామి వారి అర్చకులు

శ్రీ వేణుగోపాలస్వామి వారికి ——— బ్రహ్మేశ్వరస్వామి వారికి

శ్రీనివాసులు రంగాచార్యులు అనే విష్ణుసుడు
వీరి పూర్వీకులు గ్రామస్థులని
క్లయించినారు
ఇనాములు —
౧॥ శ్రీ స్వామివార్లకు
కుం౦॥ వేణుగోపాలస్వామివారికి
కుం౦॥ బ్రహ్మేశ్వరస్వామివారికి
గ్రామచౌదరి అయిన దాసరిపాప
నాయుడు త్రవ్వించిన చెరువులు ౧ కి
ఇనాము

వల్లూరి నరసభన అనే సహోదరుడు
అధరాపురం వాసుదేవా.. య్యలవారికి
పూర్వం వెంకటపతి ఎప్పనింగారు ఇచ్చినది
౦॥౦. --- బూజబూపాల ఆచార్యుల గారికి
౦॥౦ వుపద్రష్ట పాపన్న శాస్త్రులవారికి
౧ తూము సుబన్నగారు
౦॥౦ మండవరాయచంద్రుడు
౧౪౦ ముత్యవల్లి నరసింహం అనేకవికి
౦।౦ గ్రామపురోహితుడు చంగిపేరుఖాళ్ల

మొగలాయి ప్రాబల్యం ఆయెను గనుక కొండవీటి సీమకు ...... ముస్తఫా
నగరు సర్కారు వైపు జే... పదునాలుగు వంతులు ఏర్పరిచే మొదల
యీ గ్రామం తాంబూలపు వంతులో దాఖలు చేసినంత అమానీపరంగా
బహుదినములు అమానీ మామితులు జరిగించినారు

సన్ ౧౧౭౭ ఫసలీలో కొండవీటి సీమయందల్లి దేశ జమీందార్లకు పంచిపెట్టే
మొదల యీ గ్రామం బలభద్రపాత్రుని అప్పన్న దేశపాండ్యా గారి వంతుకు వచ్చి
నలభై అయిదు గ్రామాదులు చేరినందున ఆయన ప్రభుత్వం చేస్తూ మరి
ముజూరిలో వుండే శ్రీ యండవేశ్వర వేణుగోపాలస్వామి వార్లకు ఆలయ
ముఖమున ప్రాకారం వగైరాలు చేయించి పూర్వోక్తమయిన వృత్తులు జరిగించేవారు

యిఅమానీలుజరగపోయెనుగనుకేవ్వను.. ధారతంగాశ్రీస్వామివార్లకు శ్రీస్వా
మివార్లవుసంనిధానమందున స్వస్తివాచకములుచెప్పగలందులకేను శ్రీబ్రాహ్మ
ణులకు యిచ్చిన వృత్తులు మొదలయినవి—

కుం౹౹ ౧౹౹ శిత్యార్జె వేద్య దిపారాధనలు జరగగలందులకు స్వామివార్లకున్ను
స్వస్తివాచకము చెప్పేబ్రాహ్మడికి యిచ్చినపొలం వేసరిపాంటు — —

శ్రీస్వామివార్లకు —

౦౩ =౭ శ్రీమండవేశ్వరస్వామివారికి —

౦౩౹౹౭ శ్రీగోపాలస్వామివారికి —

౦౹౦ స్వస్తివాచకం చెప్పుతూవుండవలసినందునపురాణం
నరసన్నగారికి —

౧౦ శ్రీరామనవమి గోకులాష్టమి నవరాత్రము శివరాత్రివగైరా
సంవత్సరోత్సవయులకు స్వామివార్లకు సాలీనానిర్ణయించినవి —

౬ శ్రీమండవేశ్వరస్వామివారికి —

౬ శ్రీగోపాలస్వామివారికి —

యీప్రకారంగానిర్ణయించి సదరపాపసవీముదలుకొని కొన్నిసంవత్సరము
లువుత్సవంచేసి చనిన పిమ్మట యీ యనకుమారుడయిన పాపన్నబహాద్దరు
తగావ్యవహారంజరిగించుతుంటూవుండేసమయంలో యీమాణిక్యరావుబ
లవంతంచేత సుయీంతాయాతాత్రెమించుకుని యీపాత్తునివారుకాపురం
23 వున్నవరిపేరు యర్లపల్లి, మండరు, చినగాదెలపర్రు, అంగలకుదురు,
కండెపాడు నంఖదాగ్రామాదులు వీరి.... (నవుయి) ద్వారించచిరిగనుకతే

తాను ఆగ్రామములలో నాచారి నందు పాపన్న గారు కొన్ని దినములు అనుభ
వించిన తరువాత తను పేరి అన్నగారు అయిన చన్నప్పగారికి మజూరిలో
కు॥ అయిదు కుంటల ముల మాన్యం యిచ్చినారు గనుక అనుభవిస్తా వీరికు
మారుడు అయిన అప్పన్నగారు సదర ప్రకారం యీగ్రామ ములు యనుభవిస్తూ
నుభవిస్తా యీగ్రామ...... మాన్యాలు

0110 అంచిరెడ్డి పుండి అన్నం భాట్లు గారికి -

0ఱ0 తెంగిరెల కుంచం భాట్లు గారు -

010 పిష్ట వెంకం భాట్లు కు -

010 పురాణం వెంకటనరసు గారికి -

1ఱ0 శ్రీ॥ ఓ॥ కు -

1 అక్కిరాఘవాచార్లు గారికి -

0ఱ0 గుడిమెళ్ల నరసింహాచార్లు గారికి -

2ఱ0 రెండు కుచ్చెళ్లు యిప్పటి కయినాములు యిర్లించి అప్పన్నగా
రు వీరి కుమారులు అయిన జోగన్న చన్నప్ప గారున్ను 1210 ఫసలీ వరకున్ను
వృత్తి అనుభవించిన తరువాత తను ఆ ఫసలీలో నే మహారాజు వారు తుంగపిలి
వారు దేశపాండ్యాల వారు మిరాశీ తాబూంచేసెరి గనుక జమీందారులు
స్వ యీగ్రామ మందుల...... చినచ్చి జరిగించవెదు గనుక 1211 ఫసలీ
లో రాచూరు తాలూకా యూలం వెంకటపఁడరాయని గారు సదర తా
లూకా తానుకున్న యిది వర్కు ప్రభుత్వం చేసినా యనున్ను అక్కిరా
ఘవాచార్యులు గారు గుడిమెళ్ల నరసింహాచార్యులు వారి మాన్యాలు

కుంగలి శితాయ యతలతి మ్మాయి నాంములు జరిగి స్వామ్యనారు 8 వూరు గ్రా

మగుడే తెప్పు తెంచ్చ ళ్లు - కెమిన వరలు -

౦॥౦ గ్రామకంఠం - - ౧౹౦ దొంతలు -

౦౹౽ మాలపల్లెయింకి - - ౮౹౦ ఇనాములు -

చవుడు తొడూ - యీ దినంవరకు జరుగుతూ వున్న

చెరువులు 3 కి - ౧౮౹౨ తతిమ్యా౹ -

౧౹ బలభద్రపాత్రునివారు. 8 ౨౹౽.

వేయించిన దేవాలయాలు 9 కి - అంగీరస నామ సంవత్సరం -

౦౹౦ శ్రీ యొర్లపల్లి వారివైకొల్లాడిన మర్రివారి తొట్లు

చెరువులకు -

౦౹౦ తలంట్లిలు 3 కి - -

౦౽౦ మధులు గల్లు

౦౹౦౹౦ యల్లి వృగుళ్లు - -

4 కైఫియ్యతు మం॥ మండూరు సంతుమాంటి ఫూండే సర్కారు మర్యాదా

నగరు తాలూకె రాజమూరు -

పూర్వం యీ స్థలము బహుతర గ్రామముగా వుండునట్లుగనుక మాండవ్యు

మహాముని యీ స్థలమందు కొన్ని దినములు తపస్సు చేసి యీ తపోవనమం

దు కొన్ని దినములు తపస్సుచేసి యీ తపోవనమందు శివలింగ ప్రతిష్ఠ చే

సినారు గనుక ఆదేమునికి మాండవ్యేశ్వర స్వామివారని అభిధానం యేర్ప

డ్డది. తదనంతరం మరికొన్ని దినములకు యీ మాండవ్యుని శ్వేరు

యున్నపైన వ్రాసిన మాండవేశ్వరస్వామి వారికి దక్షిణభాగమందు వేణుగో
పాలస్వామివారని విష్ణుమూర్తిని ప్రతిష్ఠచేసినారు తదనంతరము గాంధివ
రతు యీ భూమి దండకారణ్యంగా వుండి జనరహితం అయినందున బు
షులే పూజిస్తూ వచ్చినారట కలియుగప్రవేశమయిన యుధిష్ఠిర విక్రమ
శకంబులుగడచి శాలివాహన శక ప్రవేశమయిన తర్వాత నేటివరకు
కేగతవత్సరంబులు 1037 గడచిన తదనంతరం, శా. 1037 వ శతంలగాయ
యు కులోత్తుంగ చోళ మహారాజు ప్రభుత్వం చేస్తూ వుండి పైకెరాజాతన
మయ యందు యీ మార్గాన వెళుతూ యీ మండూరు అనే గ్రామంల
రణ్యమందు కొద్దిపల్లిగా వుండగా నుత యీ అరణ్యము ఛేధింపచేసి
గ్రామం బస్తి చేసి పూర్వం మాండవ్యఋషి ప్రతిష్ఠ చేయబడ్డ శ్రీ మాండవే
శ్వర గోపాలస్వామి వార్లకు ఆలయం మంటపములు కట్టించి శ్రీ మాం
డవేశ్వరస్వామి వారిని పూజించడానకు మామిళ్ళపల్లి లింగప్ప అనే శివ
ద్విజునిన్ని శ్రీ వేణుగోపాలస్వామివారిని పూజించడానకు పరిచి
అప్పలాచార్యులు అనే వైష్ణవులను సంప్రతి నియమించి యీస్వామివార్ల
యొక్క నిత్యనైవేద్య దీపారాధనలు జరగగలందులకు వుభయదేవ
స్థానములకు పుట్టెడు విత్తులక్షేత్రం యినాం యిప్పించినారు యిందుకు
యింత బడిబల శ్రీ మాండవేశ్వరస్వామివారికి,, 2/0౪ం. శ్రీ వేణుగోపాల
స్వామివారికి 2౪ం. వెరశి వక పుట్టెడు విత్తుల పొలము యిప్పించినారు
యీగ్రామానకు పూర్వం మాండవ్యఋషి యయినందున ప్రాయశః మం
5 డూరు అనే అభిధానం యేర్పడ్డది. అటుపిమ్మట గజపతిసింహాసనస్థు

డయిన గణపతి మహారాజు। శా॥ ౧౦౫౬ శతంలుగాయుతు యీదేశంప్ర
భుత్వంచేస్తూవుండగా పంచాండులు చతుర్థతులు కతిణోతంలోవుండి
దేవబ్రాహ్మణగౌరవములు తప్పించి ప్రత్రిస్థుయున్న సంగతిపైన వ్రాసిన
గణపతిమహారాజు యిగా విప్రథానులయిన గోపరాజు రామన్న గారికితె
లిసి। శా॥ ౧౦౭౭ శతం అగునేటి రక్తాక్షినాయు సంవత్సర భాద్రపద బహు
ళ ౩౦ అంగారకవారం సూర్యోపరాగకాలమందు కృష్ణాతటియందు స్నా
నకాలమందు ప్రభువుదగ్గిర దానం పట్టి సమస్తమయిన నియోగులు తేస్థల
కరిణీకులు కరిణీలు వ్రాసియిచ్చేయెడ యీగ్రామానము వూమామిడివారులోనే
ఆరువేలనియోగులకు ఏకభోగంగా మిరాశీ నిల్లయించినారు గనుక గణ
పతివారి ప్రభుత్వం ఆఖరువర్కు అనుభవించిన తరువాత నురెడ్లవారు
ప్రబలులు అయి ప్రభుత్వంచేసేటప్పుడు అనవేమారెడ్డివారు యీకొండ
వీటిసీమలో అష్టభోగసహితంగా బ్రాహ్మణులకు అగ్రహారములు నల్బై
నాలుగు యిచ్చిరి గనుక వారం వేరు అనేగ్రామం అగ్రహారం శాయనుద్దేశిం
చినవార్తై యీగ్రామానకు పూర్వం గోపరాజు రామన్న యిచ్చిన మిరాశీ
దారులయిన సమయమంత్రి వారికి వుండాలిలో భాగం యిప్పించిరి గను
క పూర్వీకులయిన మామిడివారునున్న వీరునున్న కొన్ని దినములు అను
భవించిన తర్వాత నుతెల్గాంటక ప్రభుత్వము ఆఖరు। శాలివాహన ౧౫౦౦
శతం వర్కు సమయమంత్రి వారు మిలుము యి మామిడివారు కొన్ని దినము
లు ఏకభోగంగా అనుభవించి భాలకొండ వచ్చిరి గనుక అప్పుటిలో కొండ
వీటిసీమ తుస్తూలత రీగోల అయిన బలభద్రపాత్రుని వారు యీమామిడి

వారికి దౌహిత్రపౌత్రులు బంధువులు అయినందున తమ మిరాశీ వారి
కి యిచ్చి వారున్ను వేతమున బాందిరి. తదారభ్యాది ఉభయ పుత్రపౌత్రులవారున్ను
ననుభవించుచున్నారు. సదర హంపాహవానం ౧౫౧౦ శకంలగాయి
తు షత్త్వం మొగలాయీ ప్రాబల్యంలో మొగనుత కాండవ విపిసీమతుప్రతిసా
మంతులంపు మన్నె జానగరు సర్కారు పేరు పెట్టి పదునారు లగు వసయుతు
లు వెనుకటి చెప్పినట్టుల. యీగ్రామం తూర్పు పుండిస మిదులో దాఖలుచేసి
సమీతులోని హవేలీ పరగణాలో వేయదినములు అమానీ మామతియ్యతుజ్జ
రిగించినారు. సన్ ౧౧౨౧ ఫసలీలో కాండపవి సీమవంతులుచేసి పంచి
పెట్టేయటుల యీగ్రామం ఉభయపుత్రపౌత్రుని అప్పంనాదేవపాండ్యులగారి వం
తు ఖణ్డనల్లభైలు అయిదుగ్రామాలలో చేరినందున ఆయనప్రభుత్వం చేస్తూ
వుం॥ మజుకూరిలో వుండి శ్రీ పూండి వేశ్వరస్వామి వారి గుడి హాల స్వామి
వార్ల ఆలయములు పునహో మరమ్మత్తు చేయించి పూర్వోత మయినవ్వ
త్తులు మొగలాయీ అమానీలో జరగతి హాయె నుగనుత పునరాజ్ఞారసింగా
ఆ స్వామి వార్లకు స్వామివార్ల సంనిధానమందున స్వస్తి వాచతము చెప్పు
గలందులకు బ్రాహ్మణులకు యిచ్చిన వృత్తులు మొదలయినవి॥కం. ౧ళు౦ని
త్యనైవేద్య నిత్యనైవేద్య దీపారాధలు జరగగలందులకు స్వామి వార్లకున్ను
స్వస్తి వాచకులకున్ను యిచ్చిన హాలయము కేసరి పాలెం.ని. షేం ౧౨ తూం
మనవమి గాతుల అష్టమి నవరాత్రులు శివరాత్రి వగైరా పర్వాలలో ప్ర
వములకు స్వామి వార్లకు సాలేనా నిర్ణయించినది (యీ విషయమంతయు
యిరువది యారు మొదలు కొని చూచిన చాలు సమగ్ర మైయునదిగాన వ్రాయు))

26 కైఫియ్యతు. మౌజె చినగాదెలవర్రు సంతు తూచిపూండి తాలూకె రాచూరు సర్కా
రు మూర్తుజానగరు ఆంగీరస నామ సంవత్సర ఆశ్వీజ బహుళ 30 లు —
యీగ్రామానకు పూర్వనుంచి చినగాదెలవర్రు అనే పేరువచ్చిన వయినం పూర్వం
యీస్థలం ముందూరు అనే గ్రామస్థ వాయువ్య మూల దిబ్బగా వుండుగను
కను ఒకనాడు కొన్ని దినములకు వాసంచేసినారు. వడ్డెరెడ్డి తర్లాటి త్తప్రు
భుక్తములకు లోపలనే జయినులు శిలమయి పోయినారుగనుక ఆప్రదేశం
మెరకగా వుండెగనుక తను ముందూరులో పండిన పంటలు తీసుకుపోయి సదర
పొదిబ్బమీద నుంచి చిన్నగాదెలు కట్టించి ధాన్యం పోస్తూ వచ్చినారుగనుక చిన
గాదెలపర్రు అయినది. శ్రీ మెగరవాతులు కాపురం వుంటూ వచ్చినారుగనుక క్షేత్ర
మంగా యేర్పడ్డది. ముందూరు తరణావె యీగ్రామానకు తరణాలుగా వుం
టూవున్నారు. మొగలాయిప్రభుత్వములో సముతుబందీలు చేసేటప్ప
డు యీగ్రామం తూచిపూండి సముతులో చేరినది. కొండవీటిసీమ
జమీందార్ల వంతుగా పంచుకునేటప్పుడు. యీగ్రామం బలభద్రపా
త్రుని వారి వంతువచ్చినల బ్బె అయిదుగామందులలో తెలిసి కొన్ని దినము
లు జరిగిన తరువాతను మాణిక్యరావు వారి చేతను ఆక్రమింపబడె. వారివ
ద్దనుంచిన్ని పాత్రుని వారికి మనోవర్తి రూపకంగా భుక్తములో వచ్చి కొన్ని ది
నములకు మాణిక్యరావు జంగం నవతిరుపతి రాయనింగారు వంతు పంచుకు
నేటప్పుడు తిరుపతిరాయనింగారి వంతు వచ్చిన రాచూరి తాలూకాలో
దాఖలు అయి. సన్ 1210 ఫసలీ వర్కు పాత్రుని వారిమన మనోవర్తి క్రిందనే జ
రిగె, సన్ 1210 ఫసలీ వరకు తిరుపతిరాయనింగారి వంతున [illegible]

నందున మూడుసంవత్సరములు జగ్గన్నగారి కుమారులయిన భావన్నయ్యా లొక్కా రాయనింగారు ప్రభుత్వంచేసిరి తరువాతను. సన ౧౧౧౧ పసలీలుతా లా ఖాంకా మహారాజు తుంఫీ శ్రీవారు వేలంపాసినందు రాజా మల్రాజు వెంకట గుండా రాయనింగారు కానుకనిచ్చి యిదివరకు ప్రభుత్వంచేస్తూ వున్నారు. శియారు గ్రామం గుడికట్టు కుచ్చళ్లు — ౨౫

కి మిన్నహాయి —

౧ బలభద్రపాత్రుని చిన్నప్పగారి మాన్యక్షేత్రం వగైరాలు —
తదారభ్య యిదివరకు జరుగుతూ వున్నవి —

౦౹౿౦ పురాణం నరసంభొట్లు గారికి బలభద్రపాత్రుని ఇప్పు...
ఇచ్చిన మాన్యం తదారభ్య యిదివరకు జరుగుతూ వున్నవి —

౧౹౿౦ దేవళ్లు —

౦౨౦ గ్రామకంఠం —

౧౹౦ బవుళ్లు —

౧౿౦ చెరువులు —

౪౹౿౫

తతిమా కుచ్చళ్లు —

౨౧౪౦

ఆంగీరస నామ సంవత్సర కార్తీక బహుళ ౪ ౪ లు —

28 కైఫియ్యత్తు జానంచుండూరు సంతు గుంటూరు సర్కారు ముర్తుజానగ
రు తాలూకె నూజెండూరు —

యీగ్రామానకు పూర్వం నుంచి జానంచుండూరు అనే పేరు వున్నది. గజప
తి సింహాసనస్థుడయిన గణపతి మహారాజు ప్రభుత్వం చేసేటప్పుడు వీరిదగ్గి
ర మహాప్రధానులయిన గోపరాజు రామన్నగారు। శా॥ ౧౦౬౨ శకంబునందు
మందు బ్రాహ్మణులకు గ్రామమిరాశీలు నిర్ణయించే యెడల యీగ్రామానకు
పిల్లలమఱ్ఱివారు అనే వెలనాడు కౌశ్యప గోత్రులకు ఏకభాగం గాగ్రామ
తరీకపు మిరాశీ యిచ్చినారు గనుక వారు మిరాశీ అనుభవిస్తూ గ్రామాన
కు ఆగ్నేయ భాగమందు విష్ణుస్థలం కట్టించి వేణుగోపాలస్వామివారు
అనే విష్ణుమూర్తిని ప్రతిష్ఠ చేసి యీదేవునికి నిత్యనైవేద్య దీపారాధన
లకు, తుం ౧ భూమి యినాము యిచ్చినాము అని చెప్పినారు. వడ్డె రెడ్డి కర్ణా
టక ప్రభుత్వములు। శా॥ ౧౫౦౦ శకం వరకు జరిగిన తరువాతను కొండవీ
టి సీమను సమేతు బందీ యిచ్చేసేటప్పుడు యీగ్రామం గుంటూరు సంతు
లో దాఖలు చేసినారు. స॥ ౧౧౭౧ ఫసలీ వరకు, చవుదరు, దేశపాండ్యాల
పరంగా అమానీ మామిలియ్యత్తు జరిగినది గనుక అర్బుత్నాటు దొరవారలయము
కు అర్పణ జరగతే ఖిలపడ్డది. స॥ ౧౧౯౨ ఫసలీ వరకు ప్రభుత్వం చేసినతరు
వాతను జగ్గన్నగారి తమ్ముడైన తిరుపతి రాయునింగారు సదరు పాపస
లో తాలూకాను సంపంచుకునే యెడల యీగ్రామం తిరుపతి రాయునింగా
రి వంతు వచ్చినరా చూడూరు తాలూకాలో దాఖలు అయినది. గనుక తిరుప
తి రాయునింగారు వారి కుమారులయిన అప్పారాయునింగారు శీతపల్లి

రుక్మి ౧౦౮ ఫసలీవర్కు ప్రభుత్వం చేసి నిస్సంతుగా పోయిరి గనుక జంగన్న
గారి కుమారులయిన భావన్నగారు ౧౧ సంవత్సరములు ప్రభుత్వము చేసినతరు
29 వాతను కుంఫిణీవారు రాంచూరు తాలూకా వేలాం వేసిరి గనుక రాజా మల్రా
జు వెంకటగుండా రాయునింగారు కొనుక్కొని సన్ ౧౨౧౧ ఫసలీలగాయ
తు ప్రభుత్వం చేస్తూ యున్నారు. శుక్లనామ సంవత్సరంలో అతలంతం వెంకటా
చార్యులుగారు అనే శ్రీవైష్ణవుడు మజకూరిలో అంతరుత్తు పడివున్నవి
ష్ణుస్థలం పునహో తష్టించి శ్రీస్వామివారిని ప్రతిష్ఠ చేసినాడు — —
ఈ మార్క గ్రామం గుడికట్టు కుచ్ఛళ్లు —౪— —
కిమ్మినహాలు —

౦౹౦ గ్రామకంఠం — —
౦౹౦ వనంతం —
౧౺౦ వంక్ష్మి వే ఝర్ల రడుకు —
౦౻౦ పోలవయిలో కుప్పులు —
౦౺౦ కండవాగు — —
౦౺౦ రహదారి ద్రావిలు —
౨ యినాములు —
౧ కిళంబి రంగాచార్యులుగారికి —
౧౺ యీరవరదాచార్యులుగారికి —
౦౺౦ మహనగిరి పఫ్లాభిరామన్న —
A శింగపాపయ్యగారికి —

౦౺౦ కేశవతాతయ్య / నర్సుశాస్త్రులుగారికి
౦౺౦ దెందుకూరి సదాశివశాస్త్రులుగారికి
A పోత్తూరి లింగయ్యగారికి —
౦౺౦ తిబిన్ని బాల్లంన్నా —
౧ అతలంతం అనంతాచార్యులుగారికి
౧౨ తపశీవుర్గా —
అంగీరసనామ సంవత్సర శ్రావణ బహుళ సోమవారం —
ద్వా౦౩ మొదలుకొని ౧౮౧౬ సం
వత్సరం — —

30 కైఫీయ్యతు. మం. పొత్తూరు సంతుగుంటూరు సర్కారు ముర్తుజానగరు
తాలూకే కూరాయూరు.

యీగ్రామాన్ను పూర్వం నుంచి పొత్తూరి అనే వాడు కట్టు వన్నది. గజప
తి సింహాసనస్థుడయిన గణపతి మహారాజు ప్రభుత్వం చేయుటప్పుడు వీరిదగ్గర
మహాప్రధానులయిన గోపరాజు రామన్న గారు బ్రాహ్మణులకు గ్రామములు రా
శీలు విర్ణయించే యెడల యీగ్రామానకు కౌండిన్యస గోత్రులయిన పొత్తూరి
వారికి ఏకభోగంగా తరిణీ క్షేత్రపుమిరాశీ యిచ్చినారు గనుక తదారభ్య యీవ
రకు అనుభవిస్తూ వున్నారు. రెడ్లు ప్రభుత్వం చేసేటప్పుడు గ్రామస్థులు గ్రామా
నకు వుత్తర పార్శ్వం శివస్థలం కట్టించి సోమేశ్వరుడనే లింగమూర్తిని ప్ర
తిష్ఠచేసి యీ ఆలయానకు తూర్పు భాగమందు విష్ణుస్థలం కట్టించి శ్రీవే
ణుగోపాలస్వామి వారిని ప్రతిష్ఠ చేసినారు. శా॥ ౧౩౦౦ శకంవర్కు వడ్డెరెడ్డి
కర్ణాటకప్రభుత్వములు జరిగిన తరువాతను మొగలాయి ప్రభుత్వము వ
చ్చెగనుక అప్పట్లో జరిగే దారుణములచేతను దేవస్థానములు అంతరువ
డ్డవి. కొండవీటి సీమ సంతు బందీలు చేసేటప్పుడు యీగ్రామం గుంటూరు
సంతులో దాఖలు అయినదిగనుక బహుదినములు సంతు అమాలు పరంగా
అమానీ అమామిలియ్యతు జరిగెను సన్ ౧౧౨౨ పసలీలో కొండవీటిసీమజమీ
దార్లకు బందోబస్తు చేసి పంచిపెట్టేయడల యీగ్రామం ముర్తుజానగరు సర్కారుదే
శముఖీ మన్నెవారయిన రమణయ్య మానిక్యరాయనింగారి పట్టాలోవచ్చి
రేపల్లి తాలూకాలో దాఖలు అయినదిగనుక, రమణయ్యగారు, వల్లనన్నగా
రు, సీతన్నగారు, గోపన్నగారు. సన్ ౧౧౬౮ మొదలు పసలీవరకు ప్రభుత్వంచేసి

తర్వాత సన్ ౧౧౭౮ పసలీలో పయిన వ్రాసిన సీతన్న మాణిక్యారాయనింగా
రి తమ్ములయిన జగ్గన్న మాణిక్యారాయనింగారు ప్రభుత్వం చేస్తూ వచ్చి
సన్ ౧౧౮౦ పసలీ వరకు అధికారం చేసిన మీదట వీరి తమ్ములయిన తిరు
పతి రాయనింగారు తలపెట్టినందున తాలూకా సఖం చేస్తూనే వెంట
ల యాగ్రహం తిరుపతి రాయనిగారి వంతు వచ్చిన రాచూరు తాలూకాలో
దాఖలు అయిన తిరుపతి రాయనింగారు వీరి తమ్ములయిన అప్పారా
31 యనింగారు సీతన్న గారు, సన్ ౧౨౦౮ పసలీ వరకు ప్రభుత్వం చేసి నిస్సం
తుగా పోయిరి గనుక పైని వ్రాసిన జగన్న మాణిక్యారాయనింగారు కుమా
రులయిన భావన్న మాణిక్యారాయనింగారు మూడు సంవత్సరములు ప్ర
భుత్వం చేసిన మీదట రాచూరు తాలూకా యాలం వేసినందున రాజా
మర్రాజు వెంకటగుండారాయనింగారు కొనుక్కొని। సన్ ౧౨౧౨ పసలీల
గాయతు ప్రభుత్వం చేస్తూ వున్నారు. దుందుభి నామ సంవత్సరములోనా
వలారి విరియతం బపెళ్లి అనే దుబాసి యాగ్రహం యిజారా చేసి మజ్కూ
రులో వున్న పూర్వీకమయిన వేణుగోపాల స్వామి వారి ఆలయం జీర్ణోద్ధా
రం చేయించి స్వామివారిని ప్రతిష్ఠ చేసి యీ స్వామి వారిని పూజించడా
నకు ఆవితేవ పల్లమా చార్యులు అనే విష్ణు సంగో నిర్ణయించినారు గనుక
నిత్యనైవేద్య దీపారాధనలు జరగగలందులకు రాజా గుండారాయనిం
గారు, కు౨ రెండు తుబ్బి ఖ్ఖు దానం యిప్పించినారు. క్రోధన నామ సంవ
త్సరములో మజ్కూరి మిరాశీదార్లు అయిన. సుబ్బరాజు, మల్లపరాజు
మొదలయిన వారు పూర్వీకమయిన సోమేశ్వర స్వామి వారి ఆలయం

జీర్ణోద్ధారం చేయించి స్వామి వారిని పునఃప్రతిష్ట చేయించి పూజ చెయ్యడాం
నకు సంగాపు సంగప్ప అనే శివ ద్విజుంణి నిర్ణయించినారు గనుక యీ స్వా
మి వారికి నిత్య నైవేద్య దీపారాధనలు జరగగలందులకు ౧ తుం ౧ తట్టు చెన్చె
ళ్లు యినాములు యిచ్చినారు — తిమ్మర్సు గ్రామం గుడికట్టు కుచ్చెళ్లు —

కుం ౧ గ్రామ తంత్రం

౩౿౦ చెరువులు ౪ కిం —

౨ దొంకలు బావులు కొండవాగులు

౧ తరి మాన్యం — —

౪౿౦ కుంటలు చవుళ్లు —

౧౨ తరి మాన్యం —

౬౧

కిమ్మిడి వారలు —

౩౨ ౧ శ్రీ స్వామివార్లకు — ౦౿౦ కామందూరి అప్పలాచార్యులు

౧ భజంత్రీలకు — ౦౿౦ చత్రవర్తుల తాతాచార్యులు

౧ కిళంబి వరదాచార్యులుగారికి — ౧౿౦ భట్టె... నృసింహాచార్యులుగారికి

౦౿౦ యీరంగాచార్యులు — ౦౿౦ అతలికంకృష్ణమాచార్యులుగారికి

౦౿౦ వంగ్గిపురపు అప్పనాశాస్త్రులుగారికి — ౦౿౦ గోమఠం అప్పలాచార్యులు —

౦౿౦ వంగిపురపు నారాయణశాస్త్రులవారికి ౦౿౦ యేలూరు మల్లుశాస్త్రులుకు

.... కామందూరి రాఘవాచార్యులుకు ౧ పొత్తూరి వెంగయ్యగారికి —

౧ చత్రవర్తుల రాఘవాచార్యులవారికి ౧న మోపానిదేను రామన్న

౧ ఫిరుజాదా ——

౦౹౯. దెందుకూరి సదాశివశాస్త్రులగారి మాంగాన పోలము —

౦౹౦ యీరా అయ్యవారు భాగ్యులకు మెట్టపొలం— —

౦౹౦ శ్రీవతివండ్లతారాభట్లు వినాయక్యతో —

౦౹౦ గ్రామపైరాగి పాలెంకటుడు జరెలవీరభద్రు —

౦౹౦ నాగిరి పుల్లన్న ——

~~౦౹౦~~ పిర్లయినాము ——

౧ అబ్బిముందురె ——

౧౨౮ అయిన—

౦౹౬ వేరెక్లష వాంత్లకు బాపెయినాయు —

౧౨౮—

తఖీమ్లా ——

౪౦౹౬ ——

కైఫియ్యతు మొఖాస్తాజా ——

౨౩ సంవత్సరముల శకం ౧౭౧౭ సంవత్సరం. ఆనందనామ సంవత్సర శ్రా

శ్రావణ ~~శుద్ధ~~ బహుళ ౫ సోమవారం — —

కైఫియ్యతుగారు రెపాడు ముస౦౹౹ గుంటూరుసర్కారు ముర్తుజానగరు తా॥

రాచూరు ——

యీగ్రామానికి పూర్వం నుంచిన్ని గారపాడు అనే పేరు వున్నది పూర్వం

గోపరాజు రామన్న గారు బ్రాహ్మణులకు గ్రామమిరాశీలు ప్రాయించి

యిచ్చే మొదలు యీగ్రామాన్ని పదములు భారద్వాజసగోత్రులయినవారికియిచ్చి
నారు. రెడ్లప్రభుత్వం చేసేటప్పుడు వారి తాలూకు అధికారులు రాచకొం
డ సూర్యనారాయణస్వామియాజులవారు బహుతపస్సంపన్నులున్ను
అయివుందురుగనుక యీంగారపాడు వీరికి అగ్రహారం యిచ్చినారుగన్క
పైని వ్రాసిన సూర్యనారాయణస్వామియాజులు కుటుంబయుక్తముగా
అగ్నిహోత్రములతో కూడా యీగ్రామంలో ప్రవేశించి గృహనిర్మాణము
చేయించుకుని అగ్రహారం అనుభవిస్తూ యాగాద్యనుష్ఠాన సత్క్రియలు జ
రుపుతుంటూ బ్రాహ్మణులకు అన్నదానము చేస్తూ సూర్యనారాయణ
స్వామియాజులవారు వీరి కుమారులయిన తిరుమలస్వామియాజులు
వీరి కొమారులయిన సూరిస్వామియాజులు. వీరియాత్మజులయిన
వీరేశ్వరస్వామియాజులు వీరి సుతులు తిరుమలస్వామియాజులవారి
వరకు. రెడ్డివద్దె కర్ణాటకప్రభుత్వములు. శా. ౧౫౦౦ శకం వరకు అనుభ
34 వించినారు. అంతట మొగలాయిప్రభుత్వం వచ్చెగనుక కొండవీటిసీమస
ముతు బందీలు చేసేయెడల యీగ్రామం గుంటూరు సముతులో దాఖలు
చేసినారుగనుక ఆదినములలో పయిన వ్రాసిన తిరుమలస్వామియాజు
లు కొడుకులయిన యజ్ఞనారాయణస్వామియాజులు లౌకికములుండు
ప్రవీణులయివుందురుగనుక హాయిదరాబాదుపరియంతరం వెళ్లి మరి
కియిబర్హాము మొదలయిన పాదుశహాల వారి తాలూకు వ్యవహారస్థులను
అనుసరించి సనదు తెచ్చుకుని యజ్ఞనారాయణస్వామియాజులు వీరికొ
మారులయ్యిన తిరుమలస్వామియాజులు మొగలాయి అమలున్ను ౧౧౧

ఫసలీ వరకు అనుభవించినారు. సన ౧౧౭౧ ఫసలీలో కొండవీటి షిపేసుజమీందా
ర్లకు మూడువంతులు చేసి పంచిపెట్టే యెడల యీగ్రామం రమణయ్యామా
ణిక్యారాయనింగారి వంతువచ్చినందున పల్లె తాలూకాలో దావులు తీరయిన
దిగనుక రమణయ్య మాణిక్యారాయనింగారు ప్రభుత్వం చేస్తూ గార పొంటిలు
గ్రహారానికి సాలుకు ౧కి పంచినరసింహవరహాలు చొప్పున శ్రోత్రియం నిర్ణయించి
పయిన వ్రాసిన తిరుమలసోమయాజులు కొమారుడయిన క్రిష్ణసోమ
యాజులుగారికి యిచ్చిన పాత్రే రమణయ్యగారు, పెద్దన్నగారు, శేషన్న
గారు, గోపన్నగారు, జంగన్నగారు, సన ౧౧౯౧ ఫసలీ వరకు నడిపించిరి
గనుక క్రిష్ణసోమయాజులు అనుభవిస్తూ గ్రామానికి ఉత్తర్పు భాగమందు
శివస్థలం కట్టించి గంగాధరస్వామి వారి లింగమూర్తిని ప్రతిష్ఠ చేసి నిత్య
నైవేద్య దీపారాధనలకు ౧కుం॥ మాన్యం యిచ్చి యీశివాలయానకు దక్షిణ
భాగమందు దద్దలం కట్టించి శ్రీ ఆంజనేయస్వామి వారిని ప్రతిష్ఠ చేసి నిత్య
నైవేద్య దీపారాధనలకు ॥కుం చంపాతికె మాన్యం యిచ్చినారు. వీరి కుమారు
లయిన మల్లేశ్వర దీక్షితులు అనుభవించిన తరువాతను మల్లదీక్షితులవా
రు లయిన వీరావధానులు అనుభవిస్తూ వుండగా పయిని వ్రాసిన జంగన్న
గారి తమ్ములయిన తిరుపతిరాయనింగారు సదరహూ ఫసలీలగాయతు తాలూ
కా సంపంచుకుని ప్రభుత్వం చేసే యెడ యీగ్రామం తిరుపతిరాయని
ంగారి వంతులో వచ్చిన రాజూరు తాలూకాలో చేరిన దాగనుక ౧౧౯౨ ఫసలీ
వరకు జరిగించినారు. సన ౧౧౯౩ ఫసలీలో మహారాజశ్రీ తుంపోడివారు గుం
టూరు సర్కారుకు ప్రభుత్వానకు వచ్చి మూడు సంవత్సరములు అమా [illegible]

మతియ్యతము చేసి అగనుక అప్పట్లో జమీందారు ముఖ్యపెట్టి అగ్రహారం జరగకుం
డాచేసినారు. తిరుపతిరాయునింగారు వీరి కుమారులయిన అప్పారాయు
నింగారు, శీతన్నగారు. సన ౧౨౦౦ పసలీ వరకు అధికారం చేసిన తరువాతను
జంగన్నగారి కుమారులయిన భావయ్య మంగి త్రిమలరాయునింగారు, సన
౧౨౧౧ పసలీ వరకు మూండు సంవత్సరములు ప్రభుత్వం చేసిన మీందట కుం
పిణీవారు రాచూరు తాలూకా యిజారా చేసినందున రాజా మంత్రి వెంక
టగుండా రాయునింగారు. కానుక్కని యిదివరకు ప్రభుత్వం చేస్తూ వున్నారు
సన ౧౧౭౮ పసలీలగాయతు పయిన వ్రాసిన అగ్రహారీకుల కు శ్రోత్రియం
జరగవేదుగనుక యజమానులనే కరిణీకములో వుండి గ్రామకమాయిషీ
మనాయించుచేసుకుంటూ వున్నారు—

ఈమూర్తి గ్రామం గుడికట్టు కుచ్చెళ్లు యనభై మూరపగ్గాననుకు ౬౪ తుంటలు
వ్రాస్తిని అయిన కుచ్చెళ్లు— —

36 ౦|౦ గ్రామకంఠం— —

౦|౦ వనంతోటలు౧కి— —

౦౪౬ గ్రామాన్కు పుర్వార భాగం అగ్రహారీకుల వనంతోటవా —

౧౬— చెర్వులు కుంటలుకి —

౦౺౦ గ్రామచెర్వు అగ్రహారీకులుచ్చి అయింపొల్లపాంత నలినేకు
వుపయించిన చెర్వుకు— —

౦౪= కొమ్మూరు అక్కయచెరువుకు —

౦౪= మంపొల్లమ్మూరకుంటకు

0/= ఆహా చ్యుతి తేమంటకు —

0/0 దాంతలకి —

0/0 వాగులలికి —

3౹౹౦ ఋనామయులు —

౧/౦ శ్రీస్వామి వార్లకు.

౧ శ్రీగంగాధర స్వామివారికి —

0/0 శ్రీఆంజనేయులు —

— ౧ యాంత్రప్రవోతకులు —

0౹౹0 గుంటూరుకు వారి సస్యులయిన చట్రవర్తులనృసింహా

చార్యులకు —

౬౭౬

తతివ్యా

౧౦౹౹౹ ———

37 సైఫీ యిస్తలు ముర్కజా —

అంగీరస నామ సంవత్సర కార్తీక బ సోమవారం. దిు 3 శ్రీకృ

ష్ణారం ఆనాక ౧౦౧౨ సంవత్సరం — — —

38 సైఫీ యిస్తలు (ము|| సుద్ధపల్లి సంతుగుంటూరు తాలూ సర్కారు ముర్కజా

నగరు ము|| తాలూకే రాచూరు —

యీగ్రామం స్వపూర్వం నుంచి సుద్ధపల్లి అనే పేరు వున్నది గజప

తిసింహాసనస్థుడయిన గణపతి దేవమహారాజులు బ్రాహ్మణప్రతిపాల

త్సవై రాజ్యభారం చేశ్లా మొదలు వీరి ప్రధానులయిన గోపరాజు రామన్నగా
రు బ్రాహ్మణులకు మిరాశీ యిచ్చిరి గనుక అప్పుడు యీ గ్రామానకు అగ్ర
హముగా కౌండిన్యస గోత్రులకు యీ గ్రామానకు తరి లేకే యిచ్చినారు వ
డ్డె రెడ్డి ప్రభుత్వము జరిగిన తరువాత తను వేల్లాంచ ప్రభువైన వేమారెడ్డికాయ
లు యీ దేశం ఆక్రమించి ప్రభుత్వం చేసె అప్పుడు దండు దేవరాయ దీక్షితు
లు గారు బహుళ తపస్సంపన్నులున్ను బ్రహ్మవిద్వాంసులు అయివుండురుగనుక
క వీరియందు తరుణించి సుద్దపల్లి అగ్రహారం చేసి ధారాగ్రహీతం తామ్రశా
సనములు వ్రాయించి యిప్పించినారు గనుక అన్ని పేరాత్రములు తోటి తో
డా అగ్రహారం ప్రవేశించి గృహారామములు చేసుకొని నిరతాన్నదానపు
రుషై అష్టభోగ సహితంగా అగ్రహారము అనుభవిస్తూ యీ గ్రామానకు పశ్చి
మ భాగమందు శివాలయం కట్టించి వారి పూర్వులు కాశీ వెళ్లి తీసుకువ
చ్చిన లింగమూర్తిని ప్రతిష్ఠచేసి కాశీ విశ్వేశ్వరస్వామి అని నామధేయం పెట్టి
39 మరిన్ని గ్రామమధ్యమందు విష్ణ్వాలయం కట్టించి శ్రీ వేణుగోపాలస్వా
మి వారిని ప్రతిష్ఠచేసి యీ స్వామి వార్లకు నిత్యనైవేద్య దీపారాధనయుత్సు
జరగగలందులకు చేసిన వసతులు ——

తు॥ యినాములు —

1 శ్రీ విశ్వేశ్వరస్వామి వార్లకు —

1 శ్రీ వేణుగోపాలస్వామి వారికి —

మొ॥ నవరాత్రములు దీపావళి ధనుర్మాసములు సంక్రాంతి శివరాత్రి శ్రీ
రామనవమి గోకులాష్టమి వగయిరా సంవత్సరములు గ్రామాలు —

౨ శ్రీ సేరియుతు యీనాయిప్పస్తున్న శ్రీ[illegible] —

— ౨ శ్రీ విశ్వేశ్వరస్వామివారికి —

— ౨ శ్రీ వేణుగోపాలస్వామివారికి —

యీప్రకారంగా నిర్ణయించి దేవరాయ దీక్షితులు వీరి కుమారులు శంభు సోమయాజులు మొదలయినవారు తర్వాత ప్రభుత్వం। శా॥ ౧౫ శతంవర్కు అనుభవించినారు. అంతట మొగలాయి ప్రభుత్వం వచ్చినది గనుక ఉగ్రవారసంజ్ఞ దప్పి కోష్టుకిందదాఖలు వృత్తి వల్లను యీ ఉగ్రవారి తులయినవారికి కరిణీకము పెహిందా యేర్పడినది. యీ కాండవీటి సీమ సముతు బంది చేసేటప్పుడు యీగ్రామం గుంటూరు సమితుతో దాఖలు చేసి సముతు అమీ
కు ప్రభుత్వము చేస్తావున్నారు. యీ మౌజె గ్రామం కుడితే పుట్టి కొలుచ్చక్షు
ముప్పై ఆరుమూర రెరపగ్గాన కుం౧కి ౬౪ కుంటలు ప్రకారము ౪౦ —
కైమిన్హవోలు — ౦౹౦ గ్రామకంఠం — ౧౻౦ చెరువులు కుంటలు ౧కి —
౧ గ్రామచెరువు ౦౻౦ దున్నాపాడి శొచ్చుకుంట — ౦౻౦ దాంక్తలు —
౨౻౨
తతిమ్మా ౹ — ౩౭౻౨ కయినాములు ---

౧ కిళాంబి వరదాచార్లుగారికి —

౦౹౹౦ గ్రామచెరువు మాన్యం —

౦౹౹౦ కుంటు మాన్యం —

౦౹౹౦ కన్నాల భద్రవ్వ —

౦౹౹౦ గ్రామపురోహితుడు తూంపవరివెన్నన్న —

౦౹౹౦ చవిపేంద్రసుబ్బన్న —

౧ తంబళినాసరమహమ్మదులింగన్నకొలు —

౧ దేవుళ్ల తాలూకు —

౮౹౹౹౨ తరీమా

౧౭.

81 శ్రీ. రాజుగారి సావరు — ౧

తరిమ్యా ౧

౩ శాడువనీరుచినొ —

౪ ఆనవాయితి కొదున —

తరిమా ౨ ౧౦ —

కయిఫియ్యతు మజ్కురు శాలివాహన ౧౭౧౦ సంవత్సరం ౹ ది ౧౩ నవం

బరు ఆంగీరస నామ సంవత్సరం తాలిక కు శు॥ ౧౧ ఆదివారం — —

82 శ్రీకృష్ణరక్ష. పెత్తాచార్లుగారు — ౦౹౹౦ మతేయండి నారాయణాచార్యులను

యినామును యిచ్చి సదరశాపసత్తి మొదలుకుని సన్ ౧౭ వపసలీవరుకు

జు తహాంచెసెను — తదనంతరం పెంకయ తెప్పల్లి నింగారు సన్ ౧౭౧ ౾ఫసలీ

లో ప్రభుత్వానకు వచ్చి సన ౧౨౨౨ ఫసలీ వరకు ప్రభుత్వం చేస్తూ వున్నారు —

సదరహూ వ్రాసిన యినాములు యిఖలా పూర్వమయిన యినాములు —

౨ శ్రీ అగస్తేశ్వరస్వామి కేశవస్వామివారలకు నిత్యనైవేద్య దీపారాధనలకు

మొగలాయిలో నిర్ణయింపబడి తదారభ్య జరుగుతూ వున్న యినాములు —

౧ శ్రీ అగస్త్యేశ్వరస్వామివారికి — —

౧ శ్రీ కేశవేశ్వరస్వామివారికి — —

౧౨ మానూరివారి దాయజ్ఞాతులయిన మానూరి యెరంగానందపం

తులు గారికి పూర్వం వెంకన్నపంతులుగారు యిచ్చిన క్షేత్రం తత్పుత్రులయిన వెం

కట్రామన్న అనుభవించిన తరువాత నున్ను పౌత్రుడైన అప్పయ్య అనుభవిస్తూ వు

న్నాడు — ౦౺౦ పైరాలి పాతుడు. పాతుకూరి సీతారాముడికి — —

౧౪.౫

తాబితా — ౪.

౩

౫

౧౪

౨౬

రి మాన్యం గ్రామకరిణీకం తప్పు కలిపి ఖ

౮౫ — ౦

కేమిన్హాలు ——

౨౦ భావయపద్మనాభుడు ——

౧ గ్రామకంఠం ——

కుంటలు ౪కి ——

౨౦ గురువింగుకుంట ——

౧ చెరువులు ౪ కి ——

౨౦ మపిన్నవారికుంట ——

౨౦ కమలాయకుంట ——

౨౦ మానూరి అప్పయ్యగారి చెరువు. ౨౦ గన్నెరయుడికుంట ——

౨౦ కొత్తపనవరపు వెంకప్పపంతులుగారి చెరువు —— ౦౺౦ దొంతలు నాల్గికి —— ౨ కుళ్ళు —

౨౦ మొండూరి సీతారాముడు — — ౧ చవుళ్ళు ——

౩౬ యినాములు — ౩౧౪౦ కితాబు యెం౮-౨౩౪౦ శెలం౨౩ — సాగు ౨. కైఫియ్య
తు మ్మూర్తుజా౦. ఆంగీరస నామ సం॥ మార్గశిర శు॥ ౩ ఆదివారం॥ అన ౧౮౧౯ సం॥ దిఽ॥

83 ఆంగీరస నామ సంవత్సర మార్గశిర శుద్ధ ౩ ఆదివారం — మం॥ మూల్పూరు వ॥
పోతుమర్రు అగ్రహారం। వ॥ కొండజాగర్లమూడి వ॥ చింతపల్లిపాడు వ॥ ద్రాక్షి
మర్లపా॥ దొప్పులపూడి వ॥ చవటవరం వ॥ కొండపాడు తాలూకే చిల్కలూరుపా
డు॥ పుణిగద్దు మల్లయ్య గుమస్తా — డిశంబరు ౧౫ తేది ౧౮౧౯ సం॥

84 కైఫియ్యతు. మం॥ మూల్పూరు సంతు
కూచిపూడి సర్కారు మ్మూర్తుజానగరు
తాలూకే చిల్కలూరుపాడు యిల్లాకే
రాజా మానూరు వెంకటకృష్ణారావు గారు.

మునులు తపస్సు చేసినందున మునిపురమని యిది తదనంతరం యీస్థలమందు పూ
ర్వం నుంచి యిది మూల్పూరు అనే వాడుకయున్నది. పూర్వం అగస్త్య మహామునితా
నిది దినములు యీస్థలమందు నివశించి శివలింగప్రతిష్ఠ చేసినందున ఆదేవు
నిపేరు అగస్త్యేశ్వరస్వామివారనే వాడుకవున్నది మరిన్ని ఆకాలమందు శ్రీవీర
భద్రస్వామివారిని ప్రతిష్ఠ చేసినారు. మరిన్ని యీగ్రామమందు పూర్వరాజులు
ప్రతిష్ఠ చేసిన చెన్నకేశవస్వామివారి ఆలయం వున్నది. గజపతిసింహా
సనస్థుడయిన గణపతి మహారాజుగారు రాజ్యంచేయుచుండు. వీరి ప్రధానుల
యిన గోపరాజు రామన్నగారు. శా॥ ౧౦౬౭ శకమందు ప్రభువు దగ్గర దా
నసంపత్తి సమస్తమయిన నియోగులకు గ్రామము రాసి యిప్పించి యిచ్చేకాల
మందు. యీగ్రామానకు కౌశికగోత్రులయిన వెంకటాచలముకు సర్వ

౧ శ్రీవత్సగోత్రులయిన దేవప్రాజు సంతతి ౧ కాశ్యపగోత్రులయిన రఘుపతిరాజు సంతతి ౧ వెరశి మూండు సంతతుల వారికి మిరాశీ నిర్ణయించి సదరప్రాంప్రాసెన స్వామివార్లకు దేవాలయము ప్రతిష్టించి సకలోత్సవములు జరిగించినారు తదనంతరం రెడ్లు ప్రభుత్వానకు వచ్చిన మీందట పరంపరా ఆరుగురు రెడ్లు ప్రభుత్వము చేసిన తరువాతను వడ్డె కర్ణాటకరాజులు శా॥ ౧౩౦౦ శ సంవత్సరకు ప్రభుత్వం చేసిన వెనుక తురకా పాదుషాలు మొగలాయి గనుక పోక ముల్కిదే శముకు దేశపాండ్యా మొదలయిన బారామతి సర్దేశాయిదాలు నిర్ణయించి సర్కారు సముతు బందీలు చేసి పుష్పాణు యీగ్రామం సంతోంచి పోడిన ముతులలో దాఖలు చేసి సముతున్ ఆమీలు చౌదరు దేశపాండ్యాలపరంగా బహుదినములు అమాని మామలియ్యతు జరిగించినారు సన ౧౧౧౯ ఫసలీలో కొండవీటిసీమ మూండు వంతులు చేసి పంచిపెట్టెయడల యీగ్రామము మానూరి వెంకనాద్రి మజుందారు గారి వంతులో వచ్చి చిల్కలూరిపాటితాలూకాలో దాఖలు అయినది గనుక వెంకనాద్రిపంతులుగారు. అప్పాజీపంతులుగారు ప్రభుత్వము చేసిన తరువాతను సన ౧౧౪౪ ఫసలీలో వెంకటపరాయణిం గారు ప్రభుత్వానకు వచ్చి యిచ్చిన మాన్యము

౧ కాకుళ్ల వరప్రసాదయ్యపంతులు —

౦॥౦ యీమంపాటి శ్రీనివాసాచార్యులకు —

౧ మంత్రివారి పేరుశాస్త్రులకు —

౦॥౦ గుండవర్తి కవిష్ణావధానులకు —

౩ యీండు కలసి మాన్యం యినాం యిచ్చి సదరఫొం ఫసలీలగాయతు సన ౧౧౬

పసలీ వరకు ప్రభుత్వం చేసెను. తదనంతరం వెంకయ్య కేవిష్ణునింగారు ప్రభుత్వానకు వచ్చి

యిచ్చిన యినాములు——

౦॥౦ వత్రిబుచ్చన్న—

౧ నంబ్బిరాజు రాజన్నపంతులు——

౧ కాలనుసూర్యనారాయణ——

౦॥౦ తాడివల్లి అనంతరామావధానులు—

౦॥౦ తవుతాయజ్ఞనారావధానులు—

౦॥౦ వృతపద్రిష్ట నర్సింహా భాగవతుల్లు

౩॥౦—

మూడుకుచ్చెళ్ల నాలుగు యినాము ఇయిప్పించి సౌ ౧౧౬౧ పసలిలగాయతు

సౌ ౧౧౭౦ పసలివరకు ప్రభుత్వం చేసినారు——

తదనంతరం ప్రభుత్వానకు వచ్చిన వారు నరసన్నగారు యిచ్చిన యినాములు—

——౨ కొతలనవలపు వెంకట వేమిల్లనికి —

౦।౦ మానూరి అప్పయ్యకు చెరువుమాన్యం——

౦।౦ యెల్లెరెడ్డి వీరన్న——

౧ మత్రిమండి ఆచ్చిత్తాచార్లకు——

౦॥౦ శ్రీముష్ణం పాపాచార్లుకు——

౦॥౦ దేవగుత్తిం శయాచార్లకు——

86 తయిఖీయ్యతుమును॥ పోతు మద్రులఅగ్రహారం

సంతు తూరుచిపూడి పర్గణారు ప్పవరజాంనగ

రుతాలూకే చిల్లా బాంరుపాడు——

యీగ్రామం పూర్వం మాయప్పరుకొండదివారుగావుండేదిగనుక సర్కారువారు జం
దారులయిన మానూరి వెంకన్నపంతులుగారు మర్రుజాంనగరుతాలూకా
లో వంతులుపంచుకుని వెంకన్నపంతులు అప్పాజీపంతులుగారు ప్రభుత్వం
చేసినతరువాతను. వెంకట్రాయునింగారు ప్రభుత్వము చేసేటప్పుడు గాడవ
తి కేవష్టావధానులుగారు బహుతపస్సంపన్నులున్ను వేదశాస్త్రప్రవీణులు
న్నుఅయి వుండురుగనుక వీరిని బాలా మన్నించి పుత్రపౌత్రపారంపర్య
శాశ్వత జీవనం జరగగలందులకు పైనివ్రాసిని పోతుమర్రుపొలం మాయప్పా
రుంలో నుంచి విడతీసి పొలిమేర హద్దులు యేర్పరచి ప్రత్యేక శాలివాహనశ
కవరుషంబులు 1666 అగునేటి ధననామసంవత్సర జ్యేష్ఠ శుద్ధ 7లు
తారీకున ధారాగ్రహీతం చేసి దేశపాండ్యాలయిన బలభద్రపాత్రుని పేష్టా
భిరామన్నగారు, యీకోనప్పగారు సర్వదేశముఖ్యులయిన మాణిక్యా
రావువల్లభరావుగారు, అవెంకప్పగారి మొదాలుదస్కతులున్ను తమమొ
హారుదస్కతులతో కొండాపసనదు వ్రాయించి సాలు 67కి 1020 శ్రోత్రియం
యేర్పరచి వెంకట్రాయునింగారు జరిగించినతరువాతను వెంకటపతిరావునిం
గారు, పెద్దన్నగారు జర్గించినతరువాతను వెంకటపతిరావునింగారు జరిగిం
చుతూవున్నారుగనుక్తే పయినవ్రాసి కేవష్టావధానులు ఆయన తోడుకొ
పరిదేవి భద్మ్మ్లు అనుభవించినతర్వాతను, యీయనకుమారుడయిన నాగే
87 శ్వరావధానులు జ్ఞాతివర్గంతో కూడా, సన 1212 వసలీవరకు అనుభవిస్తూ
వున్నారు. రిమార్కు—గ్రామంగుడికట్టు పైల్ట్లు— 10 —
కిమ్మినవోటు— ౨౧౦ గ్రామకంఠం—

౧ం క్రిష్ణావధానులుకు — ౧ం దాంతెలు — ౧ం పూంనూరి వారి సావరం —

౧ గాడవర్తి లక్ష్మీనారాయణ భట్లగారికి — ౹౹ వృత్తినాయినాము —

తతిమ్మా — ౭౹౹ = కయిఫియ్యతు మన్నెర్కు జా౹౹ ది౹౹ ౬ డిశంబరు

ఆన ౧౮౧౧ సంవత్సరం ఆంగీరస నామ సంవత్సర మార్గశిర శు౹౹ ౩ ఆదివారం —

88 కైఫియ్యతు మం౹౹ కొండజాగర్లమూడి సంతుగుంటూ

రు సర్కారు మన్నెర్కు జాంనగరు తాలూకె చిల్కలూరుపాడు —

గజపతిసింహాసనస్థుడయిన గణపతిమహారాజులుంగారి ప్రధానుడయినగా

పరాజు రామన్నగారు. శా౹౹ ౧౦౬౭ శకమందు బ్రాహ్మణులకు మిరాశియు

యిచ్చేటప్పుడు యీగ్రామానకు వున్నవవారసే ఆరువేలనియోగులకు వ

కె భాగంగా మిరాశీయిచ్చినారు గనుక వారి సంతతివారు అనుభవిస్తా వున్నా

రు. వీరికి వున్నయినాము — కుం౹౹౦ — యిప్పుడు మానూరి వెంకట

కృష్ణనింగారి అధికారం జరుగుతూ వున్నది — గ్రామం గుడికట్టు కుచ్చెళ్ళు

కిమినహాలు — ౦౪౭ గ్రామకంఠం ౧౦౹౹౦. — ౧ మద్దివాని చెరువు —

౧ వాగులు — దాంతెలు — పువ్వళ్ళు —

౧ం చెరకాలయినామ — తతిమ్మా — ౭౹౹౭౦

కయిఫియ్యతు మన్నెర్కు జా౹౹ ది ౬ డిశంబరు ఆన ౧౮౧౧ సంవత్సరం

ఆంగీరస నామ సంవత్సర మార్గశిర శుద్ధ ౩ ఆదివారం —

89 కైఫియ్యతు మం౹౹ చింతపల్లిపాడు

సంతుగుంటూరు సర్కారు మన్నెర్కు జాంనగరు

తాలూకె చిల్కలూరుపాడు —

యీగ్రామమునకు పూర్వం నుంచిన్ని చింతపల్లి పాడు అనే వాడికె వున్నది. గజప
తిసింహాసనస్థుడయిన గణపతి మహారాజు ప్రభుత్వం చేసే యప్పుడు వీరి ప్రధానులు
యైన గోపరాజు రామన్న గారు శాలివాహనం ౧౦౬౨ శకమందు సమస్తమయిన
నియోగ్యులకు గ్రామ తరి లేక ప్రమిరాశి యిచ్చినట్టుయుంచే యెడల యీ చింతప
ల్లి పాడుకే ఆత్రేయ గోత్రులయిన చల్లపల్లి కోదండరాముడనే ఋగ్వేదినియో
గికి ఏక భోగంగా మిరాశి యిచ్చినారు గనుక తదారభ్య అనుభవిస్తూ వున్నారు త
దనంతరం ఓరుగల్లు పవమహా వంశ్యులు గారు పృథ్వీ సామ్రాజ్యము చేయుచుండు
డె యున్న సమయములో తమ తండ్రి గణపదేవ మహారాజునకు సద్వృద్ధి గాను గణ
పేశ్వరుడనే లింగమూర్తిని ప్రతిష్ట చేసి ఆదేవర అంగరంగ భోగార్థముగాను యీ
యీ చింతపల్లి పాడు అగ్రహారం యిచ్చిరి గనుక బహు దినములు జరిగెను యీ
అగ్రహారం యిచ్చినది శాలివాహనం ౧౧౨౦ శకం వద్ద రెడ్డి వెల్లాలు ప్రభుత్వము
లు జరిగిన తరువాతను మొగలాయిలో సంతుబందీలు చేసేటప్పుడు యీగ్రా
మం గుంటూరు సముతులో దాఖలు చేసినారు. జమీందార్లు చేతికి వుడి వీసీమ
మూడు వంతులు చేసి పంచి పెట్టే యెడల యీగ్రామం సర్కారు మజుందారు
లయిన మానూరి వెంకన్న పంతులు గారి వంతులో వచ్చి బిల్లూరు పాడుతా
లూకాలో దాఖలు అయినది గనుక వెంకన్న పంతులు గారు, అప్పాజీ పంతు
లు గారు, వెంకట్రాయనింగారు, వెంకటపతి పట్లనింగారు ప్రభుత్వము చేసిన త
రువాతను, వీరి కొమారులు యైన నరసన్నగారు ప్రభుత్వము చేసిన తరువాత
ను యీతని తమ్ముడికుమారుడైయున వెంకటపతి పట్లనింగారు ప్రభుత్వం చే
90 స్తూ వున్నారు.॥ తిమార్లు గ్రామం గుడికట్టు కుచ్చళ్లు — — ౨౧

కిమ్మిపరిలు — ౦౹౦ గ్రామకంఠం — ౽౸ చెరువులు — ౦౹౦ గ్రామచెరువు —

౦౹౦ వింగారులకుంట — ౦౹౦ ఇమ్మిసెటికుంట — ౦౹౦ యడ్లవాండికుంట — —

అగ్రహారం — ౦౹౦ డొంకలు — ౦౹౦ మలపాకా — —

తత్తిమా౹౹ — ౧౨౺౸ యినాములు —

౧ సొలి వెంకటేశ్వర స్వామి యినాము గార్కి మానూరి వెంకటపతులు పిల్లనింగారు యిచ్చి

నది. ౦౹౦ మానూరి తిప్పల్లి లా.తి. గారికి.

౧౹౼ తత్తిమ్మా — ౧౬ కిరాజా మానూరి వెంకట తిప్పల్లిగారి స్వాధీ

తత్తిమ్మా. ౧౩ —

తయిషియ్యలకుచ్చిత్తుంజా — డి. ౨౦ నవంబరు అన ౧౮౧౯ సంవత్సరంలో

గోడసనామసంవత్సర కార్తీకబహుళ ౬ శనివారం — —

తయిషియ్యేటు. మం॥ కాళ్ళమగ్గసంతుపాపారావు

తాలూకా చిట్టి యూరు పాడుసర్కారు వ్యర్థు

జొంవగరు యిట్లాకి రాజా మానూరి వెం

కట తిప్పల్లి రావు —

యీగ్రామానకు పూర్వం నుంచి కాళ్ళమర్ల అనేవాడికెపున్నది. గజపతిసింహా

సనస్థుడయిన గణపతి మహారాజులుంగారు. శాలివాహనం ౧౦౩౬ శకంలగా

యతుప్రభుత్వం చేస్తావుండే వుండగా వీరిదగ్గిర మహాప్రధానులయిన గోప

రాజు రామన్నగారు, శాలివాహనం ౧౦౬౨ శకమందు బ్రాహ్మణులను మిరా

శీ నిల్లయించే యడల యీకాళ్ళమర్లకు వెలనాడు పెహడ్డవల్లి గోత్రులయిన

ప్రభాకరునికి ఒకభాగం గ్రామం కరికిచ్చిన మిరాశి నిల్లయించేపెద్దసభ

నుత అతనుకొని౨ సంవత్సరములు అనుభవించినతరువాతను అతని తమ్ము

డుడయినమూర్తిరాజు శాలివాహనం ౧౧౧౨ శకమందు గ్రామానకు పూర్వ

భాగమందు వారికి యిష్టదైవమయిన ఆదిలక్ష్మీ కామేశ్వరి అమ్మవారి పేరను

చెరువువేయించి యీచెరువుపడమటి తట్టు మీందను నివాసంతస్థలంతప్పించి శ్రీ

రామలింగస్వామి వారిని లింగమూర్తిని ప్రతిష్ఠ చేసి యీఆలయానకు పశ్చి

మభాగమందు కామేశ్వరి అమ్మవారికి సింహాసనమని శిలారూపకం చేయించి

అనేక వ్యక్తులపేర్ల రచి గ్రామానకు వాయవ్యమూలను విష్ణుస్థలంతప్పించి

శ్రీ వేణుగోపాలస్వామి వారిని ప్రతిష్ఠ చేసి శ్రీఆంజనేయప్రతిష్ఠ నున్ను చేయిం

చినవారయి యీగ్రామానకు ఉత్తరభాగమందున గాంధి పతిప్రతిష్ఠ చేసిన

త్సన్నివేద్య దీపారాధనలకు యిచ్చిన యినాములు—

౧ శ్రీరామలింగస్వామి వారికి గణపతికి యిచ్చిన యినాము——

౧ వేణుగోపాలస్వామి వారికి ఆంజనేయస్వామి వారికి యిచ్చిన యినాము—

—౨ తెలుగు కుచ్చెళ్ళ నున్న గజపతి వారి చేతను సనదు వ్రాయించి యిప్పించిన

స్వామి వార్లకు సకలభోగములు జరిగించినారు. ఆ దారబ్రహ్మ ప్రభాకరుడు

మూర్తిరాజు వంశీకులయిన వారు ఖార్లీ మర్ల వారనే గ్రామనామమెగాపా

నామంతెలిసి పిడిపదిదక్షిణ ఉగామిరా నిశశ్రీ వేళో పార్జనులు అనుభవిస్తూ

వుండిపున్నారు. రెడ్డి పట్టె తర్వాత పతర్ప ప్రభుత్వములు శాలివాహనం౧౩౦౧

92 శకమందు జరిగినతరువాతను మ్లేచ్ఛప్రభువులు యవనమతికి వి భూరాయా

డుశహాబారు పొందురాజయిన రంగరాయలు వారిని జయించి యీదే

శములు ఆక్రమించుకుని అమీనువయిలు కులకానే అతనిరి యీదేశాన వస్తు

భుత్వంనిమిత్తం హింపించెగనుక అతనిఆవడిచేతనున్దే వాల అవములు అర్చనా
దులు జరగ్క పోయెను తదనంతరం మొగలాం వారు యీ తాండవ వీటిని సమస్తా
రు సముతు బందీలు చేసే వుప్పుడు యీగ్రామం పానుగంటి సముతులో దాఖలు
చేసినారు గనుక సంతు అమీలు చౌదరు దేశపాండ్యాలు పరంగా బహుదినము
లు అవుతూనే యీ మామిలి వ్యవస్థ చేసుకున్నారు సన ౧౧౭౭ ఫసలీలో యీ సర్కారు
జమీందార్లు కుపంచి పెష్కష్ యెడల యీగ్రామం వరానూరి వెంకన్నపంతు
దొరుగారి వంతు వచ్చి చిల్లా వుంగరు పాటి తాలూకాలో దాఖలు అయిన
దికనుక, వెంకన్న పంతులు గారు, అప్పాజీపంతులుగారు ప్రభుత్వములు
జరిగిన తరువాతను. వెంకటరాయనింగారు సన ౧౧౭౪ ఫసలీలో ప్రభు
త్వానకు వచ్చి సన ౧౧౮౦ ఫసలీలోను బాలకి పెదసంగన్న గారికి అరకు
చ్చి బయినామయిచ్చి సదరహి ఫసలీలగాయతు సన ౧౧౮౪ ఫసలీవర
కు ౧౧ సంవత్సరములు రాజ్యప్రభుత్వం చేసెను. తదనంతరం వెంకటపుప్పు
ళ్లునింగారు, సన ౧౧౮౫ ఫసలీలో ప్రభుత్వానకు వచ్చి అధికారం చేసెటప్పు
డు వీరి దివాను అయిన వుమ్మెత్తాల నరుసు పంతులుగారు గ్రామానకు దక్షి
ణం పంటచెరువు ప్రతిష్ఠించినారు. వీరితమ్ముడు అయిన తిమ్మన్నగారు
గ్రామానకు పశ్చిమం పంటచెరువు ప్రతిష్ఠించినారు. యీ వెంకటపుప్పుళ్లునిం
గారున్ను సదరహి ఫసలీలగాయతు ప్రభుత్వం చేస్తా యిచ్చిన యినా
ములు — ౧౦ వేదాంతం వెంగళాచార్యులకు గారికి సంవత్స
రములో యిచ్చిన యినాము — —

౧౦ పూర్వోత్తరం వసునుంచి గ్రామహోరాశాంతుడయిన రామడుగు రంగప్పకు —

యిచ్చిన యినాము=౦/౦ బాలకివీరరాఘవులుకు

౦/౦ మొఖ్త్యారి కరణము అయిన కలిముక పెద్ది జియిచ్చిన యినాము —

౦/౦ స౹౹ ౧౧౮౦ ఫసలీ ఖరనామసంవత్సరములో గ్రామానకు పాతయివ్వభాగము

ఉంచెరువుతవ్వించినాడుగనుక యిచ్చిన యినాము —

౦/౦ కరిణీకెప్పు యినాము రాయించి యిచ్చినది —

౦/౦ స౹౹ ౧౧౭౭ ఫసలీలో ఓరుగంటి జహావల్లభుని గారికి —

౦/౦ స౹౹ ౧౨౪ ఫసలీలో భాగవతుల శివసాని వెంకటరామయ్యగారికి —

92 ౧ యినాములు యిప్పించినది స౹౹ ౧౧౬౫ ఫసలీ లగాయతు స౹౹ ౧౧౮౪ ఫసలీవ

రకు యిరవై సంవత్సరములు ప్రభుత్వంచేసెను. వదనంతరం పేరితేమారకులు

యినవరపు సన్నాగారు ప్రభుత్వానకు వచ్చి యిచ్చిన యినాములు —

౦/౦ ... నారాయణసింగారికి స౹౹ ౧౧౮౬ ఫసలీ హోవళ [illegible] యిచ్చిరి.

యీఫసలీలోనే బాడి వెంకటరాయనింగారికి యిచ్చినది —

౦/౦ కుంచభాష్యం వెంకట ఉజోశ్యులగారికి సన్నదు [illegible] స౹౹ ౧౨౦౧ ఫస

లీ ప్రమోదూతనామసంవత్సరములో యిచ్చిన యినాము —

౦/౦ తాడికొండ [illegible] చార్యులుగారికి —

౦/౦ కొత్తపల్లి వెంకటాచలానికి —

౧ వరశాదా [illegible] గారికి — ౦/౦ యిం[illegible] రాయన్నకు

౦/౦ తండవాల పద్మనాభునికి పావెప్పచెరువు యినాము —

౦/౦ పెద్దిరాజయ్యకు చెరువు యినాము స౹౹ ౧౧౭౦ ఫసలీలో యిచ్చినది —

౦/౦ ~~[illegible]~~ త్రిళ్లపల్లి నాగేశ్వరస్వామివారికి స౹౹ ౧౧౭౮ ఫసలీలో యిచ్చినది

౨౦ కా... శ్రీవీర్రాజు తమ సన్ ౧౭౧౮ వ సవీలో యిచ్చింది ——

౧ అధర్వణ్ణుంట్ల వెంకయ నరసింహాచార్యులుగారికి పూర్వం వెంకన్నపంతులు

గారు యిచ్చిన యిచ్చినయినాము తిరిగి సనదు వ్రాయించి యిచ్చినది —

౧ మజ్కూరిలో వున్న పూర్వీకమయిన గోపాలస్వామి వారికి శ్రీఆంజనే

యస్వామి వారికి మజ్కూరి మిరాశీదారుడయిన కొల్లిమర్ల వెంకన్న

౧౭౦౭ వ సవీలో పునహా ఆలయం జీర్ణోద్ధారం చేయించి పునహ ప్రతిష్ఠ చే

యించి నాడుగ నుత రాజా : కనంన్నగారు యిచ్చిన యినాము —

యినాము యిప్పించి సన్ ౧౧౮౫ వ సవీల గాయతు సన్ ... వసలీ వరకు

౩౫ సంవత్సరములు ప్రభుత్వము చేసెను తదనంతరం వీరి తమ్ముడయి

న వెంకన్నగారి కుమారులు వెంకటపతి పెద్దనింగారు ప్రభుత్వానకు వచ్చి

సన్ ౧౨౧౮ వసలీ మొదలు.. సన్ ౧౨౨౨ వసలీ వరకు ప్రభుత్వం చేస్తూ

వున్నారు — శ్రీమార్తు గ్రామంగుడి కైఫీయతు వ్రాయించినది — ౧౭౦౪

కిమిడివారు — ౧ గ్రామ తంత్రం పాపెము — ౨౦ వరాల పన్నులు ౧కి —

94 ౧౦౫౦ చెరువులు ౪కి —

౨౦ కొత్తిమర్ల పెదమూర్తిరాజు కామేశ్వరి అమ్మవారి పేరను త్రవ్వించినచెరువు

గ్రామ చెరువు ౧కు ——

౨౫ కొల్లిమర్ల వీర్రాజు త్రవ్వించిన చెరువు ——

౪ వమ్మెత్తాలనరుసుపంతులుగారు త్రవ్వించారు ......

౬ యాత్రి పెద్దమ్మగారి చెరువు తెగిపోయినది ......

౧ కుంటయు నాగళ్ళింటికి ——

యెంకాజ్జుబాలపద్మనాభుని తుంపు ౧౧౦ పెద్దపాపయ తుంపు ౧౦౦ నాగయ తుంపు

౧౦౦ నల్లతుంపు —— ౧ దాంకు రెండింటికి ౧౦౦ పుమ్మెత్తు వెంకన్నగారు

పోయించిన వసంతోపు — ౨౦ యెకరాలు మృరుకుటుంబం — ౧౧ యినాము —

౩౦

అతిమ్మా ౮౦ —— శాలి ౬౧ యెకరం —— సావరు ౮ యె ——

కయిఫియ్యతు మృత్యుంజాలు ది ౬ డిశంబరు సన ౧౮౧౭ సంవత్సరం

౧౧ శ సనాయుసంవత్సర మార్గశిర శుద్ధ ౩ ఆదివారం—

కయిఫియ్యతు మౌ॥ దాప్పులపూండి

సంతుపానూర్ని రుసర్కారు మృత్యుంజాంన

గరుతాలూకె చెల్లూరు పాండియలు

కోరాజా మానూరి వెంకటకృష్ణారావు —

యీగ్రామానకు పూర్వం నుంచి దాప్పులపూండి అనే పారుపేరు వున్నది. గజపతి సింహాసనస్థులయినగణపతి మహారాజులుంగారు ప్రభుత్వం చేసేటప్పుడు వీరి ప్రధానులయిన గోపరాజు రాయన్నగారు సమస్తమయిన యీ అంగుళ ౫ గ్రామకే శీలోకపు మిరాశీలు యిచ్చేయడల యీ దాప్పులపూండికి వశిష్ఠగోత్రులయిన మోదుకూరి భాస్కరునికి ఏకభోగంగా మిరాశీ యిచ్చినారుగనుక తదారభ్యాత ద్వంశీకేటులు అనుభవిస్తూ వున్నారు. శాలివాహనం ౧౧౬౦ లగాయతు కుమారకాకతీయరుద్రదేవ మహారాజు ప్రభుత్వం చేసేటప్పుడు వకసమయమందు యీ స్థలానకు వచ్చినవారయి యీగ్రామానకు యీశాన్యభాగమందు శివస్థలం కట్టించి యజ్ఞేశ్వరస్వామి అనే లింగమూర్తిని ప్రతిష్ఠచేసె మరిన్ని యీగ్రామానకు పశ్చిమపార్శ్వమందు విష్ణుస్థలం కట్టించి [illegible]

పాలస్వామి వారిని ప్రతిష్ఠచేసి. యీ స్వామి వార్లకు నిత్యనైవేద్య దీపారాధనల
కుగాను చేసిన జీవనం — కు ౧ శ్రీస్వామి వార్లకు నిత్యనైవేద్య దీపారాధనలుకు
౨౹౦ శ్రీ మల్లేశ్వరస్వామి వారికి — ౦౹౦ శ్రీ వేణుగోపాలస్వామి వారికి —
పెద్ద పండుగ దీపారాధన వుపాంత్సవాలకు —
౧ శ్రీ మల్లేశ్వరస్వామి వారికి — ౧ శ్రీ వేణుగోపాలస్వామి వారికి —
96 యీ ప్రకారం నిర్ణయించినారుగనుక తదారభ్య దేవమాన్యముగా జరుగుతూ
వున్నది. వడ్డెరెడ్డి కర్ణాటక ప్రభుత్వములు । శా॥ ౧౫౦౦ సంవత్సరము జరిగి
న తరువాతను మొగలాయి ప్రభుత్వము వచ్చెగనుక యీ కొండవీటి సీ
మ సముతు బందోబస్తు చేసె టప్పుడు యీగ్రామం పానుగంటి సముతులో దా
ఖలు చేసినారు. సన ౧౧౭౭ ఫసలీలో కొండవీటి సీమ మూడు వంతులు చేసి
జమీందార్లకు
పంచిపెట్టే యెడల యీగ్రామం సర్కారు మజుందారులయిన మానూరి వెంక
న్న పంతులు గారి వంతులో వచ్చె. చిల్కలూరు పాటి తాలూకా దాఖలు
అయినది. వెంకన్న పంతులు, అప్పాజీ పంతులు, వెంకటరాయనింగారు
సన ౧౧౬౪ ఫసలీ వరకు ప్రభుత్వం చేసిన తరువాతను. వెంకటకృష్ణనిం
గారు. సన ౧౧౬౫ ఫసలీలో ప్రభుత్వానకు వచ్చి యిచ్చిన యినాములు —
౦౹౦ గ్రామ పౌరోహితుడయిన పాతూరి వెంకటజోస్యులు గారికి —
౦౹౦ గ్రామ కరణం మోదుమూరి లింగరాజుకు కరిణీకప్పు మాన్యం —
౦౹౦ గుడిమెళ్ళ వెంకటాచార్యులు గారికి —
౦॥౦ గడ్డిపాటి వెంకటాచలమునకు యిచ్చిన యినాము —
౧ తుమ్మలపాలెం యినాము యిచ్చిన వెంకటకృష్ణనింగారు వీరికుమా [illegible]

యున నరసన్నగారు. సన ౧౨౧౮ శకం వరకు ప్రభుత్వము చేసినతరువాత నున
ర్సన్నగారి తమ్ములు యున వెంకన్నగారి కుమారుడు వెంకటతేవప్పనింగారు
సదరహి పసలిలగాయతు ప్రభుత్వానకువచ్చి అధికారం చేస్తూ వున్నారు-
శి మారు గ్రామంగుడి తెప్పు కుచ్చిళ్లు — 32 ౹౹౼

97 కిమ్మినహాలు — ౧ గ్రామకంఠం — ౧ వనంతోపుయిర్కి —

౦౹౦ గడ్డిపాటి వెంకటాచలం వనంతోపు గ్రామానకు వాయవ్యభాగానను —

౦౹౦ గడ్డిపాటి ఉంటేంప్ప (గ్రామానకు తూర్పు) భాగమందు —

౦౹౹౦ యులవర్తి చౌదరి దక్షిణభాగమందు —

౦౹౦ యజ్ఞనారాయణ వనంతోపు పూరి ఉత్తరభాగమందు —

౧ చెరువు యిర్కి — ౦౹౹౦ గడ్డిపాటి వెంకటాచలం చెర్వు గ్రామాన్కు వుత్తరభాగమందు.

౦౹౦ గోపకుంటు గ్రామానకు వుత్తరభాగమందు —

౦౹౦ చింతగుంటు పూరికి పడమటిభాగమందు —

౧ — దొంతయిర్కి — ౦౹౦ కోటూరి దొంత — ౦౹౦ మన్నవ దొంత —

౦౹౹౦ తాడిపర్తి దొంత — ౦౹౹౦ తక్కెంపల్లి దొంత — ౦౹౹౦ పొన్నూరు దొంత

౦౹. మాలపాడు.

3 కోడూరు ౧ చప్పుడు —

తతిమ్యాం — ౯౭ — కి —

98 ౧ యినాములు — ౧ రాజా వెంకటపతినింగారి సావరు —

తతిమ్యాం ౧ — ౨౫ — కి — మజుకూరి లోవున్న దేవాలయములకు
ల్ఫకులకు — ౧ శ్రీ మల్లేశ్వరస్వామి వారికి అర్చన చేసేవాడు పొన్నూరి బాపన్న

భోక్త్యయగారికి — శ్రీ వేణుగోపాలస్వామి వారికి అర్చన చేసేవాడు. పరా
శర గోత్రుడయిన పరాశరం వెంకటరామయుడు —

కయిఫియ్యతు. ముర్తుజాం — ది ౭ డిశంబరు సన ౧౮౧౨ సంవత్సరం
ఆంగీరస నామ సంవత్సర మార్గశిర శుద్ధ ౩ ఆదివారం —

కైఫియ్యతు. మం॥ చవడవరం సంతు గుంటూరు
సర్కారు ముర్తుజాంనగరు తాలూకె చిల్కలూరు
పాడు రాజా మానూరి వెంకటకృష్ణారావు —

యీ గ్రామానకు పూర్వం నుంచి చివడవరం అనే పేరువున్నది. గజపతిసిం
హాసనస్థుడయిన గణపతి మహారాజులుగారు ప్రభుత్వం చేసేటప్పుడు వీ
రి దగ్గిర మహాప్రధానులయిన గోపరాజు రామన్నగారు శాలివాహన ౧౦౬౨
శకమందు బ్రాహ్మణులకు గ్రామమిరాసీలు వ్రాయించియిచ్చేటప్పుడు యీ గ్రామా
నకు వెలనాడు కాశ్యప గోత్రులయిన పిల్లలమర్రి వారికి యేకభోగంగా గ్రామ
కరిణీకపు మిరాసీ నిర్ణయించినారు గనుక తదారభ్య యీవరకు అనుభవిస్తూ
వున్నారు. వడ్డె రెడ్డి కర్ణాటపు ప్రభుత్వములు శా॥ ౧౫౦౦ శకం వరకు జరిగి
న తరువాతను. మొగలాయీ ప్రభుత్వము వచ్చి కొండవీటి సీమ సముతు
బందీలు చేసేటప్పుడు. యీ గ్రామం గుంటూరు సముతులో దాఖలు అయి
న శిం. జమీందార్లు కొండవీటి సీమ మూడు వంతులు చేసి పంచుకునే యెడ
ల యీ గ్రామం సర్కారు మజుందారులయిన మానూరి వెంకటన్నపంతులుగా
రి వంతులో వచ్చి చిల్కలూరుపాటి తాలూకాలో దాఖలు అయినది గనుక
వెంకటన్నపంతులుగారు, అప్పాజీపంతులుగారు, వెంకట్రాయనింగారు,

వెంకటపతి తేళ్లసింగారు వరసన్న గారు ప్రభుత్వంచేసిన తరువాతను, వరసన్నగా
రి తమ్ములుగారి కుమారులయిన వెంకటపతి తేళ్లసింగారు సన ౧౭౯౯ వసలీ
100 వరకు ప్రభుత్వంచేస్తూవున్నారు. ఈ మాల్య గ్రామం గుడికే ఇప్పటి వెంపళ్లు
కిమ్మినవారలు—

౦॥౦ గ్రామకంఠం—
౦॥౦ దాసరి పాలెం——
౦॥౦ మాలపల్లె మాదిగపల్లె——
౦॥౦ దొంతెల్లు ౧ కి — —
౦॥౦ కొండవాగులు ౧ కి —
౪ పనికిరాని పొరంబోకుపొలములు —
3 చెరువులు ౧ కి — —
౦॥౦ కొత్తపాటి చవుడు వరాన్ని అక్కవాంబ పొలం—
౦॥౦ వనంతోపులు —

౬

యినాములు — —

౧॥౦ దెందుకూరి సింగన్నగారికి——

— ౨ నాళ్లచెరువు అప్పన్నయ్యగారికి — ౧ చాడాల కోనప్పగారికి —
౦॥౦ దెందుకూరి సదాశివశాస్త్రులగారికి — ౦॥౦ గుండు సూర్యనా
రాయణశాస్త్రులవారికి — ౦॥౦ గ్రామకరణాలకు — —

తతిమ్మా ౧౩॥౦ / ౨౨ —— కయిఫియత్తు వ్రాసినది జాం౧౭ డి ౬ డిశంబరు ౧౮న
౧౮౧౨ సంవత్సరం, ఆంగీరస నామ సంవత్సర మార్గశిర శుద్ధ 3 ఆదివారం—

101 కయిఫియ్యతు మం॥ కంభంపాడు సంతప్రత్తిపాడు
తాలూకె చిల్కలూరుపాడు యిలాకె రాజా మానూ
రి వెంకటకృష్ణారావు — —

యీగ్రామానకు పూర్వం నుంచి కంభంపాడు అనే వాడికె వున్నది. గజపతిసింహాసనస్థుడయిన గజపతిమహారాజులుంగారు ప్రభుత్వం చేసేటప్పుడు వీరిదగ్గిరను పాత్రప్రధానులయిన గోపరాజు రామన్నగారు దానం పట్టి బ్రాహ్మణులకు గ్రామకరణీకపుమిరాశీ వినిర్ణయించేటపుడుల యీగ్రామానకు భారద్వాజగోత్రులయిన పింగళివారికి ఏకభోగంగా మిరాశీయిప్పించినారు గనుక తదారభ్యాతత్వంశీకులు అనుభవిస్తూ వున్నారు. వడ్డెరెడ్డికర్ణాటక ప్రభుత్వములు జరిగిన తరువాతను. కొండవీటిసీమ సంతుబందీలు చేసేటప్పుడు యీగ్రామం ప్రత్తిపాటి సమతులో దాఖలు చేసినారు, జమీందార్లకు కొండవీటిసీమయీడు వంతులు చేసిపంచిపెట్టేటపుడల యీగ్రామం సర్కారు మజుందారులయినమానూరి వెంకన్నపంతులుగారి వంతులో వచ్చి చిల్కలూరిపాటి తాలూకాలోదాఖలు అయినది గనుక. వెంకన్నపంతులు, అప్పాజీపంతులు, వెంకటరాయనింగారు, వెంకటకృష్ణనింగారు, నరసన్నగారు ప్రభుత్వములు చేసిన తరువాతను. వెంకటకృష్ణనింగారు ప్రభుత్వంచేస్తూ వున్నారు. యీయూరు గ్రామంగుడికట్లు కట్టుబళ్లు

కిమిన్హాలు — ౦౼౦ గ్రామకంఠం — ౦౼౦ చింతలతోపులుకి — —
౦౼౦ పూడ్చిన తాలవారి వసంతోడు — ౦౼౦ కృష్ణావారి వసంతోడు — —
102 3 చెరువులుకి — ౧౼౦ వృద్ధి తాలవేరుసుపంతులుగారి తోటకి —
౧ మంచిచెరువు కేశవర్లమ్మగారిది — ౦౼౦ కృష్ణావారి చెరువుకి — —

౨౫౦ కొండవాగులోకి — ౧౫౦ ... దొంతులు/చప్పుళ్ళు, దండ భూలసమేతం —

తత్తిమార్లు — ౧౮ — కి యినాములు —

౧ మానూరి వెంకన్న గారి యినాము —

౨౫౦ కుంభాలక్ష్మీ నర్సు యినాము — ౧౫౦ పింగళి పాపరాజు —

౭౦ అధరాపుర పుష్పగిరి బాల్ల గారికి — ౭౦ యీవెంకయ బాల్ల గారికి

౭౦ వెందుకూరి శింగన్న గారికి — ౫౦ తప్పా వారి చెరువు యినాము —

౨౫౦ గ్రా మర్యాదా తేవాదులు —

తత్తిమ్మా సేరి. ౧౪ — కయిఫియ్యతు. మ్రాక్కెంజీ దొర డిశంబరు॥

౧౮౧౨ సంవత్సరం. అంగీరసనామ సంవత్సర మార్గశిర శుద్ధ ౩ ఆదివారం —

కైఫియ్యతు. మం॥ షేరంగిపురం. సం॥ గుంటూరు సర్కారు మృర్తుజానగరు

తాలూకె రేపల్లె వ॥ రాజారు —

'03 కయిఫియ్యతు॥ మం॥ విద్యపూండి ప్రతినామ

ధేయమయిన, షేరంగిపురం, సంతు గుంటూరు

తాలూకె రేపల్లె రాజారు సర్కారు మృర్తుజానగరు —

యీగ్రామానకు విద్యపూండి అనే నామధేయంబు పూర్వదినముల నుంచి తలిగి వుండును. సాలివాహన శకప్రవేశ మయిన తరువాత నుయొంటి గత వత్సరంబులు ౧౦౫౫ జరిగిన పిమ్మట గజపతి సింహాసనస్థుండయి నగరపతి మహా రాజు లంగారు ౧౦౫౬ శతంమొదలుకొని ప్రభుత్వంచేసే కాలమందు వీరి దగ్గిర మహాప్రధానులయిన గోపరాజు రామన్నగారు ౧౦౬౭ శతమందు బ్రాహ్మణులకు మిరాశీలు నిర్ణయించె యెడ యీగ్రామానకు వారి తస్నా

త్రులయిన చిల్కావారు అనే ఆరువేలనియోగులకు పెంకాశీనిర్ణయించినారుగ
నుక తత్కాలభార్యలయిన వరకు తద్వంశీకులయిన వారు అనుభవిస్తూవున్నారు
తదనంతరం, శా॥ ౧౨౪౦ శకంవరకు గజపతివారి ప్రభుత్వం జరిగినత
రువాతను పోలయవేమారెడ్డి వారు పరశువేదివల్లను అనేకపదార్థం చే
104 సి దుర్గస్థలదుర్గములు నిర్మాణం చేయించె మొదలయీవి ద్రుష్పూండి కొండవీ
డను దుర్గం కట్టించవలెనని యత్నించేసి యీ కొండమీద షిరంగి ప్రష్టెలగా
దు చేయిస్తే ఆక్షట బిల్లి ధ్వని తే హ్వామాయగనుత పెట్టించి ద్గ అని విచారించి
దుర్గం కట్టించడం మానకపు చేసి యీ కొండమీద లక్ష్మీనృసింహస్వామివారి
కి దేవస్థలాలు కట్టించి కేశవస్వామివారికి నిన్ని దేవస్థలం కట్టించి చుట్టూ
ప్రాకారం నిర్మాణం చేయించి శ్రీస్వామివారిని ప్రతిష్ఠచేసి విశేషోత్సవములు జ
రగగలందులకు విస్తరించి భూస్వాస్థ్యములు మొదలయినవి కల్పనచే
సి అమటులుపి యున్న యీ కొండకు వుత్తరభాగమున గ్రామమధ్యమందు
శ్రీగోపీనాధస్వామివారికి శ్రీవీరేశ్వరస్వామివారికి ఆలయములు కట్టించి
ప్రతిష్ఠచేసి యీ దేవస్థానములకు నున్న వుత్సవాదులు జరగగలందుల
కు స్వాస్థ్యములు కల్పనచేసినారు. తదనంతరం అనవోతయవేమారెడ్డి
గారు ప్రభుత్వం చేసిన తరువాతను పెదకోమటివేమారెడ్డిగారి భార్య
అయిన సూరమాంబ యీ గ్రామానకు వుత్తరం సంతానసాగరం అనే వి
స్తారమయిన చెరువు త్రవ్వించి యేకత్ర్యమంబులు శిలాశాసనం మీ
దరిఖరం పుచేసినది యిందుకు శ్లోకం॥ శాకాబ్దే శశి రామ రామ ధరణి
సంఖ్యే విరోధేఖ్యపే ద్వితీయ్యాం తిథౌ దేవీ సా పెదకోమటిమాంబ్యర భవద్ద్వీ

వేమపృథ్వీపతే॥ శ్రీసంతానపయోనిధి ర్వేవెతపతి సంప్రతిష్ఠావిధిం-
105 యందుకుపద్యం॥ సీసపద్యం॥ శాకాబ్దములు సహస్రమును మున్నూటయు
పై ముప్పదియున్నైన, భవ్యసంఖ్య, వరయ విరోధి సంవత్సరంబున ఫాల్గుణంబున
బహుళపక్షంబు విదియ శుక్రవారంబున, శుభముహూర్తంబున శ్రీధా
న్యపాటి పురాధిపతియు శ్రీకృష్ణవేణ్యాజలక్రీడావినోదుండునగు, గన్నభూ
పాలునకు సుగుణపుత్రి వీరనారాయణుని వేమ వేమవిభుని దేవి, భూరిసద్గు
ణనికురంబ సూరమాంబ జగము వినుతింప సంతానసాగరాఖ్య వరతటా
కప్రతిష్ఠోత్సవంబొనర్చె॥ ఈ ప్రకారం స్వస్తిశ్రీ శాలివాహనశకవర్షం
బులు ౧౩౩౧ అగునేటి విరోధి సంవత్సర ఫాల్గుణబ॥౨ శుక్రవారం యీశు
భదినమందు తటాకప్రతిష్ఠోత్సవం బొనర్చించి యీ చెరువుకు సంతాన
సాగరమని పేరు పెట్టెను. అప్పటి నుంచి యీమెకా కుమారుడయిన రాచవేమా
రెడ్డింగారు యీ యుక్త చెరువుకు [illegible] దానకట్టు స్వస్తిశ్రీ శాలివాహ
నశక వర్షంబులు ౧౩౩౭ శకమందు కొండనుంచి కాలువ త్రవ్వించి
జగనెంబ్రగుండె కాలువ అని పేరుపెట్టినారు. శాలివాహనశం ౧౨౪౧ శకం
ల గాయతు॥ శా॥ ౧౩౪౧ శకం వరకు నూరుసంవత్సరములు రెడ్లు ప్ర
భుత్వం చేసినారు. అప్పటి నుంచి వడ్డె కర్ణాటక ప్రభుత్వము॥ శా॥
౧౫౦౦ శకం వరకు జరిగిన తరువాతను. మహమ్మదీయులు [illegible] పాదుశహా
వారి తరపున రాయరావు అనే సరదారుడు సరులష్కరుతో వచ్చి కొం
106 డవీటి కిల్లా బాజీమీద దఖలు చేసుకుని అక్కడ ఠాణ్యం వుంచి దుర్గం మీ
ద ఫిరంగులు కొట్టే ఫిరంగిదార్లను రాజీనాతెంద [illegible]

రు యిచ్చినారు గనుక వారు వచ్చి జాగీరు అనుభవిస్తూ గ్రామం బసచేసి షేరం
గపురము అని పేరు పెట్టినారు గనుక తదారభ్య యిదివరకు షేరంగపురం అని
అంటూ వున్నారు. ఇప్పట్లో యీ గ్రామంలో వున్న దేవాలయ యినాములు
రకేలు పాడు చేసినారు. చర్య గుండే పడిపోయె గనుక తిరిగి యెవ్వరూ కట్టిం
చలేదు. కాయీ కొండవీడు సముతుబందీలు చేసె వుప్పుడు యీ షేరం
గపురం గుంటూరు సముతులో దాఖలు చేసి బారామహుత సద్దేవాయీదా
ఖలు చేసెయిం చేయడల కల్లా ఆ కల్లప్రభుత్వములో కొండవీటి కిల్లాలకు వా
జారీ నాయకత్వం తొగటకిల్లా దారీ పాండలలో వుండె దానక్షేత్రములయం
దుప్రవీణులైన తిరుమల మాణిక్యరాయనింగారు తేమ మూరులయి చంద్ర
వంక భావనావమాణిక్యరాయనింగారికి దేశముఖ్య మన్నె వారి పాలాదా
ని ఖర్జయించినారు గనుక వారి పరంగా బవాద ఈ వహిలు ఆ వదాన మాను
తివ్యవహరిగించినారు సన్ ౧౧౧౧ పసలీలో కొండవీటి సీమ మూడు వం
తులు చేసి జమీందార్లకు పంచిపెట్టే యెడల యీ గ్రామం రమణయ్యమా
ణిక్యరాయనింగారి వంతులో వచ్చె రేపల్లె తాలూకాలో దాఖలు అయిన
ది గనుక రాజా రమణయ్య మాణిక్యరాయనింగారు, వల్లనొన్నగారు, సీత
న్నగారు, సన్ ౧౧౬౦ పసలీవరకు ప్రభుత్వము చేసిన తర్వాత నున్నిజా
107 ముల్ వుమల్కు బహాదరు సుబాదారు పెద్దకుమారుడు అయిన నాసరజం
గు బహాదరుగారు యీ సర్కారు ప్రాంతాలు వారికి యిచ్చిరి గనుక వారు వచ్చి
స ౧౧౬౨ పసలీ వరకు ప్రభుత్వము చేస్తూ వున్నంతలో నాసరిజంగు
గారి తరుణమందు నిజాముల్ ఖాను బహాదరు సుబాదారు ప్రభుత్వం

వహించి రజాబే ఖానుతో బేతన్ని కొండవీటి దుర్గానకు కిల్లెదారి ముకర్ర
రుచేసి తను చేకొండవీడు మొదలయిన విపట్టెనిమిది గ్రామాదులకిల్లా
జాగీరుకిందనుకిల్లెదారుడై పరంగా జరిగే ఉత్పన్నియుంచినారుగనుక
యీ ఫిరంగీపురం సదరహి గ్రామాదులలో చేరినందున ఆ కిల్లెదారుడు
వచ్చి కిల్లాలో ప్రవేశించి యీగ్రామాదులు బస్తీ చేసి రయితులు తప్పు
నడిపించి యీయుక్తంగా వ్యవహారం జరిగిస్తూ వున్నందున మజుకూరితర
ణా వాయిన రేపూరి బాల్లంరాజు పూర్వం రెడ్లవారు యీగ్రామంలో ప్ర
తిష్ఠ చేసిన శ్రీ గోపీనాథ వీరేశ్వరస్వామి వారి ఆలయములు చిరకాల్యం
లో శిథిలం అయివుండెగనుక తిరిగి ప్రతిష్ఠించి శ్రీ గోపీనాథ శ్రీ వీరేశ్వర
స్వామి వార్లను పునః ప్రతిష్ఠ చేసి మరిన్ని శ్రీ వీరేశ్వరస్వామి దేవాలయా
నకు ఉత్తర భాగమందు శివాలయం ప్రతిష్ఠించి శ్రీ తాళపాస్త్రేశ్వరస్వామి
వారి నవ లింగమూర్తిని ప్రతిష్ఠచేసి నిత్యనైవేద్యదీపారాధనలకు జర్గగలం
దులకు యిప్పించిన యీనాములు ——

'08 తు ౧ శ్రీగోపీనాథస్వామి వారికి — ౧ శివస్థలం ఖ్యూ ౹౹౦౦ వీరేశ్వరస్వామివార్కి
౦౦ తాళ పాస్త్రేశ్వర స్వామి వారికి — యీరెండు తుచ్ఛ ఖిల్లపాలం కిల్లె
దారుని చేతను యిప్పించి సనదు గ్రామ యుంచి యిప్పించినారు – మజుకూరు
వింకాణిదారులయిన చిల్కాలవారు పూర్వం నుంచి రేపూడికి తుండాతర
ణాలు అయివుండి ఆ తేడతానికి దినములు కాపురం వుండడం వల్ల రేపూడివా
రు అనే పేరు వచ్చినది కొందరు చిల్కాలవారు అని విన్నవించారు / ఫ ౧౧౮౭
ఫసలీలో జాగీరు తీసివేసి గ్రామాదులు తిరిగి జమీందార్ల పరంచేసిరిగ

మత యీగ్రామం మాణిక్యారావు జంగ నాయరావు తిరుపతి రాయనింగారు
రెండువంతులుగా పంచుకునిరి. తరువాత సదరహు ఫసలీలుగాయతు స్న ౧౨౦౦
ఫసలీవరకు ౧౨ సంవత్సరములు రాజా జంగ నాయమాణిక్యారాయనింగారు తమ
వంతుకు ప్రభుత్వం చేసినతరువాత ఆను వీరి కుమారులయిన భావయ్యా మా
ణిక్యారాయనింగారు స్న ౧౨౦౧ ఫసలీలుగాయతు స్న ౧౨౧౧ ఫసలీ వరకు
ప్రభుత్వం చేస్తావున్నారు. తిరుపతి రాయనింగారి వంతు స్న ౧౧౮౭ ఫస
లీలుగాయతు స్న ౧౨౦౧ ఫసలీ వరకు పదమూడు సంవత్సరములు ప్రభుత్వం
చేసిరి. తదనంతరం ఆయన కుమారులయిన రాజా అప్పారాయనింగారు స్న
09 ౧౨౦౨ ఫసలీలుగాయతు స్న ౧౨౦౪ ఫసలీ వరకు మూడుసంవత్సరము
లు ప్రభుత్వం చేసిరి. తనుత్పత్తులయిన రాజా సీతనాయరావుగారు స్న
౧౨౦౫ ఫసలీలో ప్రభుత్వానకు వచ్చి స్న ౧౨౦౮ ఫసలీ వరకు ౪ సంవత్సర
ములు ప్రభుత్వము చేసినతరువాత యీను, జంగ నాయమాణిక్యారాయనింగారి
కుమారులయిన రాజా భావనాయరావుగారు యీ రాచూరువంతు తాలూ
కా కూడా స్న ౧౨౦౯ ఫసలీలుగాయతు స్న ౧౨౧౧ ఫసలీ వరకు మొత్తముగా
నేమాముతో యిద్దరు తరిపిన మీదట స్న ౧౨౧౨ ఫసలీలో రాచూరువంతు
తాలూకా మహారాజశ్రీ కుంఫిణీవారు వేలం వేయించినందున రాజా
మన్రాజు వెంకటగుండారాయనింగారు వేలంలో కొనుక్కున్నందున తదా
రభ్యా యీ వరకు స్న ౧౨౨౧ ఫసలీ వరకు వారి అధికారం జరుగుతూవున్నది.
శిలాశాసనం
పిరంగిపురానకు యీశాన్య భాగమందు తూర్పు దిశను మేడికొండూ
రు అనే మును బాటదాపి పిరంగిపురం కొండవీయూలస్తంభం దానిమీద నుత్తరు

మనిత్రిశూలాలు సూర్యచంద్రాదులువున్నవి. అక్కడనుంచి తూర్పు దిశ
110 దక్షిణంగ ఉదగా సాలుస్తంభాలు ఆరువటుంపైరాదను సూర్యచంద్రాదులువు
న్నవి. అక్కడనుంచి దక్షిణంగాగా అమీనుబాదానుంచి షిరంగిపురంవ
చ్చె దారిలోవున్నవాగు వుత్తరంవొడ్డు అక్కడనుంచి వుత్తరపుదిశను
వెళ అమీనుబాదాదారికాలు నుంచి తూర్పుగా అంతంవచ్చేతాలవ వుత్తరపు
మూలవొడ్డు. అక్కడనుంచి తూర్పుదిశ వాయుతునగిరిసు షిరంగిపురాన
కుసాలుస్తంభాలు బప్పముద్రలువున్నవి. రెండుమూలనుషిరంగిపురం
నుంచి గనిసుపాట్టెపోయిరేవలో వామనప్రతిమెంగలుయిూలుస్తంభం, దారి
దక్షిణంగనిసుపాటికి షిరంగిపురానకు అక్కడనుంచి దక్షిణపుదిశరెప్పం
డికి షిరంగిపురానకు, కొండతూర్పున గన్నవరపువెంకన్న గుంట దక్షిణపు
కామ్మన కొండకింది గుప్పగుండమీద వున్న వామనప్రతిమవున్నస్తంభం
అక్కడనుంచి కొండమీదుగా పడమరపోగా రెప్పండి, చింతతోపు, రా
డికితోపు వుత్తరపుగట్టున వున్నవామనముద్ర వున్నస్తంభం. కొండికితూ
ర్పుసాలున వున్నస్తంభాలు౪ అక్కడనుంచి పడమరపోగా సాలుస్తంభాలు
3 మూలనుషిరంగిపురం, రెప్పండి, వ్యాసువరం, మూడువూళ్ళకూడలివా
మనముద్రగల శిలాస్తంభం, అక్కడనుంచి పడమరదిశసాలుస్తంభాలు
తాళ్లూరి, షిరంగిపురానకువుత్తరంగా పోగా లింగంపాసువట్టుం బసవము
ద్రలువున్నవిమూడు. వుత్తరపుమూల షిరంగిపురం తాళ్లూరికి, కొండవీడుం
111 గలవానికి కుంటకు దక్షిణందోవలో వున్నమూలస్తంభాలమీద లింగంపా
సువట్టుంవున్నది. అక్కడనుంచి వుత్తరపుదిశయేడికొండూరు, షిరంగి

పురంకు సాలుస్తంభాలు రెండు అక్కడనుంచి మొదపెట్టి వ్రాసిన తూండు విస్తంభం
ఫిరంగిపురం, అమీనుబాదా, మేడికొండూరుకు యిక్కడికి సరి యీదిన సంవత్సరకు యీ
వూరికి ~~పాలి~~ యీంచొప్పున పాలిమేర నిర్ణయం అయిపయిని వ్రాసిన పొద్దుల చొప్పున
జరుగుతూవున్నాది మం- ఆంగీరస సంవత్సర చైత్ర శు ॥ ౩ బుధవారం, ది ౨౮
మార్చి, ఆన ౧౮౧౨ సంవత్సరం — మల్లయ్య వ్రాలు ————

12 కైఫియ్యతు ॥ మం ॥ పావులూరు, పరగణె వినికొండ

పూర్వం యిది బహు అరణ్యంగా వున్నందున ఆప్రదేశమందు వత పరశ్చు అనేక తపులను
లతో వెబహు రమ్యంగా వుండుగనుక తత్తీరమందు బహుల తపస్సంపన్నుల
యినట్టి వంటి అగస్త్య మహా ముని సాంబశివుని గురించి అనేకాగ్రచిత్తత నుతప
స్సు చేసినందున యీశ్వరుడు స్వయం వ్యక్తంగా శ్వేత లింగాకృతి స్వరూపంగాను
దంసూంపినందున అగస్త్యులు సంతోషించి ప్రతిష్ఠ చేసి అగస్త్యేశ్వరుడని పేరుపెట్టి
ఆ సరస్సులో వుండబడ్డ యీ వంటి తపులయుల చేత సదాశివుని పూజిస్తూ
అనేక బహుదీగ కాస మేతంగా యీస్థలమందుని వాసం చేసినారు. తదనంతర
ద్వాపారయుగము లతిక్రమించి, కలియుగ సంప్రాప్తమయి యుధిష్ఠిర విక్ర
మార్క శకంబులు గడచి శాలివాహన శకప్రవేశం అయిన తరువాత విజ
యనగరు మొదలయిన జయిన రాజులు ప్రభుత్వం చేసేటప్పుడు యీ అరణ్యం
ఛేదించి గ్రామం కేష్టించి పావులూరు అనేపేరు పెట్టినారు. తరువాతను
కాకతీయ మహారాజు ప్రభుత్వంకు వచ్చి శాలివాహన శకం ౧౦౩౭ [సంవత్సరం] శకంల
గాయతు ౧౦౬౩ శకం వరకు ప్రభుత్వం చేసి పూర్వం అగస్త్య మహాముని ప్రతి
ష్ఠ చేసిన శివలింగంకు కొత్త ఆలయం కట్టించి, కు ౪ శనాళ్లకు చెప్పేళ్లు…

యినాయము యిప్పించి ప్రభుత్వం చేస్తూ వుండగా తూర్పు దేశం నుంచి గజపతి
సింహాసన నష్టుడయిన గణపతి మహారాజు తన పూర్వ తీర భూములతో వచ్చి వున్నా
తలో వీరి దగ్గిర మహాప్రధానులయిన గోపరాజు రామన్నగారు శాలివాహన శ
113 కం ౧౽౭౨ అగునేటి శకాబ్ది సంవత్సర భాద్రపద ౩౦ సోమవారం సూర్యగ్రహణ
కాలమందు కృష్ణ వేణ్ణాతటమందు ధారాగ్రహీతం షష్టి బ్రాహ్మణులకు గ్రామ
కరిణీకపు మిరాసీ శాసనములు వ్రాయించి యిచ్చియెడల యీపావులూరి వారి
వులూరి వారు సగం మద్దూరి వారికి పాతికె వీరికి దౌహిత్రులయిన పుష్పాడవారి
కి పాతికె యీ మూడు సంప్రతుల వారికి మిరాసీ భాగ నిర్ణయాలు యీప్రకారం
గా నిర్ణయపరచి ప్రభుత్వం చేసిరిగనుక వారి వంశీయుడయిన కొంత తిమ్మయ్యగారు
దేవవరకు శాలివాహన శకం ౧౧౭౨ సంవత్సరము వరకు గజపతి వారిప్రభు
త్వం జరిగిన తరువాత ౧౨౦౦ శకం లగాయతు ౧౨౭౭ శకం వరకు రెడ్ల ప్రభు
త్వం చేస్తూ వున్నంతలో తిరిగి గజపతి సింహాసనస్థుడయిన లాంగూల గజపతి
రెడ్లను జయించి ప్రభుత్వం చేస్తూ వుండి గ్రామానకు యీశాన్య భాగమందు
కోట కట్టించి పూర్వం వున్న సరస్సు కాలాంతర వశ్య చేతను పూడిపోతే ఆ
సరస్సు త్రవ్వించి విస్తారం కాలువను వేయించి యేనుగలు నీళ్లు త్రాగేటట్లుగా వ
సతి చేయించి యీ గ్రామం మొదలు చూచి నాలుగు కోసెడు దూరం వున్నంతంగా
మండే ఒట్టుగా బాజాళ్లు యేర్పరచి మట్టం చేయించి ప్రభుత్వం చేసే కాలము
దు యీస్థలాన కుబేర ద్వారపాలుడయిన తాళ్లూరి మాణిక్య నిధుల విష్ణుస్థలం త్రవ్వించి
ప్రతిష్ఠ చేయుడానకు విగ్రహం చేయించి సంప్రోక్షణ చేయవలెనని చారిం
చినందున ఆ రాత్రి భగవంతుడు యితని స్వప్నమందున వచ్చి నీవు చేయిం

చినస్థలానకు తూర్పుభాగమందు పుట్టలో పుద్భవించి వృషభయు సాంబారు
లు సమేతంగాను నన్ను వల్మీకం త్రవ్వించి తీయించి నీవు కష్టించినస్థలమున్
ప్రతిష్టచేయుమని చెప్పినందున ఆకాపు యీప్రకారంగా యున్నందున ఆకు ప్రభా
వంతగ పరిసోంత హైనె నను ప్రతిష్టచేయుమని అన్నందున శ్రీస్వామివారు అతనితో
చెప్పినలాగు నిత్యమున్ను దాను పుట్టిడు క్షీరములు పసువులమందనుంచి పితికి
బడ్డవి తెప్పించి పుట్టలో పోయుచున్నంతకు దృష్టం అవుతానని ఆనతిచ్చినందు
న ఆయాంకినేడు మేలుకొంచి భగవంతుడున్నపన్న దృష్టంగా ప్రసన్నుడుగుడు
4 తుసంతోషించి మర్నాడు పుదయకాలమందు తనయింటిదగ్గిరనుంచి పుట్టడు
పాలుపట్టు తెచ్చిపోయి వల్మీకంలో వుంచినందున స్వప్నంలో చెప్పినప్రకారపు
ష్టకో వలవిచ్చి శ్రీ చెన్నకేశవస్వామివారు వృషభయు సాంబారుల తోకూడా
దర్శనమయిరిగనుక ఆ వల్మీకం త్రవ్వించి శ్రీస్వామివారిని తీసుకువచ్చి తనుకష్టం
చినస్థలమందు ప్రతిష్టచేసి సకలోత్సవములు జరిగించి నిత్యనైవేద్యదీపారా
ధనలకు సార్వకాలం జరిగేటట్టుగా గ్రామానకు యీశాన్యభాగమున పన్నెండు
కుచ్చెళ్లపొలం ఇండ్రికలింగాల గజపతివారిచేత యిప్పించి ఆ ఇండ్రికకు
నాలుగుమూలలలా తిసాసనాలు సంస్థాపించినారు యిదివరకు ఆశాసనస్తంభ
ములువుండే వున్నావి. సదరహాయాంకినేడు పయినివ్రాసిన పాడుపులవల్లనుంచి
పుట్టిపాలుయాంకినేడు అనిసార్ధకనామంచేత ప్రసిద్ధిపొందినాడు. యీప్రకారం
యీరెండులియయయులు యీస్థలమందు వుండబట్టినందున నిత్యోత్సవపక్షోత్స
వసంవత్సరోత్సవములు జరిగేటట్టు కట్టడిచేసిరిగనుక సదరహా గజపతివారల
ధికారం మొదలుకొని వడ్డెకర్లాటకప్రభుత్వములు జరిగినవెనుక యీతాలూకా

ఆ దినములలో గుంటుపల్లి భాస్కరుని వారి పరంగా అధికారం జరిగినది. తదనంతరం
తురకాణ్యం ప్రబలమాయెగనుక పాదుశహాలు, దేశముఖు దేశపాండ్యా చౌదాలు
యేర్పరచి అధికారం చేసే యెడల యీ పరగణా మర్త్రాజు వారి జమీందారీలో వచ్చి
నందున మర్త్రాజు సూరన్నగారు ప్రభుత్వాలవుండు యీగ్రామంలో వుండుతు
న్ని శ్రీ అగస్త్యేశ్వర స్వామి, శ్రీ చన్నకేశవస్వామి వార్లకు లోవైవంనుంచి జరుగు
115 తూవున్న స్వాస్థ్యములు మొగలాయీ అమానీ అధికారములతో జరిగతపోయెగ
నుకే వున్నది. అగస్త్యేశ్వరస్వామి వారికి, కుం, ౧ ౪౦ శ్రీ చెన్నకేశవస్వామి వారికి కుం॥
౦ వెరశి దేవస్థానములు రెండింటికి, కుం (౩-౪౦) మూండు కుచ్చెళ్ల పాతికె ఇనాములు సన
దు ఇప్రాయించి యిప్పించి వుత్సవములు మొదలయిన కైంకర్యములు జరిగించి
నారు. వీరి తరువాత మందు రామరాయునింగారు, నీలాద్రి రాయునింగారు, సూ
రన్నగారు, రామరాయునింగారు, వెంకటనరసయ్యగారు తమతమ ప్రభుత్వము
లలో జరిగించినారు. రామరాయునింగారి కుమారులయిన పెదగుండా రాయు
నింగారు ప్రభుత్వము చేస్తూ వున్నంతలో వెంకట నర్సా రాయునింగారి కుమారుల
యిన వెంకట గుండా రాయునింగారు తాలూకా సగం పంచుకునిరి గనుక యీపా
వు బారు పెదగుండా రాయునింగారి వంతులో వచ్చి నందున గ్రామంలో వుండే శ్రీ అ
గస్త్యేశ్వరస్వామివారు శ్రీ చన్నకేశ్వరస్వామి వార్లకు అర్చనాది కైంకర్యములు జ
రిగిస్తూ వున్నంతలో, సన ౧౧౭౩ ఫసలీ విశ్వావసు సంవత్సరంలో న్వాసెఫ జంగు
అనే ఫౌజుదారు తరఫున చిల్లరిగె వెంకయనారాయణ అనే మార్గుడు యీతా
లూకాతు జప్తీ వ్యవహారస్తుడై వుండి దేవబ్రాహ్మణ యీనాములు మొదలయిన
వాటికి బాలాబాధ చేసే పర్గణా అంతా వుజూరు చేసినందున గ్రామస్తులు దరా

బస్తుస్థలంలో నుంచి వేంచి పోయిచి రానాతాంబూకాంలో వుండి వున్నందున దేవ
స్థలాలకు అర్చనాదితవుత్సవములు జరగక అంతర్భాపడెగనుక ఆసమయమందు బో
రులు ఆలయం తో యుపలుపగులగొట్టి ఆభరణములు మొదలయినవి దోచుకుని
పోయిన తరువాతను ఆ లయబందోబస్తు తప్పిపోయినందున పూర్వం పుట్టి
పాలమాకినీడికి ఉత్తరంలో ప్రసన్నమయిన శ్రీ చెన్నకేశవస్వామి వారి విగ్ర
హాన్ని యెత్తుకపోయినారు. తదనంతరం గుండారాయనింగారు నిర్మంపుతం
గా ప్రభుత్వం చేస్తూ, స౹౹ ౧౭౦౩ వ సరి ఆనంద నామ సంవత్సరంలో గ్రామస్థులు
16 యీస్థలం బాగు చేయించి పూర్వం పుట్టి పాలమాకినీడు కాశీ బత్తులచే
తయారు చేయించిన చెన్నకేశవవిగ్రహం మధ్యమంటపంలో స్థాపన చేసిన ఆ విగ్రహా
న్ని మూలస్థానమందు ప్రతిష్ఠ చేయించిరి గనుక పూర్వప్రకారంగా నిత్యనైవేద్య
దీపారాధనలు జరిగించి శుభకృత్ సంవత్సరం లగాయతు దుందుభి నామసం
వత్సరం వరకు అధికారం చేసి చనిన తరువాతను తాలూకా తెలుగారాజా వెంకటగుండా
రాయునింగారు ఆధిపత్యం వహించినందున తదారభ్య యిదివరకు వారి ప్ర
భుత్వం జరుగుతూ వున్నది. ప్రజోత్పత్తి నామ సంవత్సర ఆషాఢ బహుళ ౬ గు
రువారం, తా౹౹ ౧౧ జూలాయి, సన ౧౮౧౧ సంవత్సరంకు వర్తస్థ పురిగడ్డ మల్లయ్య ప్రా
సా॥ శ్రీ స్వామి వార్లకు వినియోగం చేసే వారికి వుండుకు చెళ్ళు వృత్తులు—
తేం॥ ౩-౪౦ శ్రీ స్వామి వార్లకు—

౧౹౦ శ్రీ అగస్త్యేశ్వరస్వామి వారికి — ౨ శ్రీ చెన్నకేశవస్వామి వారికి
—౨ ర॥ ౹౹౹— అర్చకులు — ౦౹ — శ్రీ వక్కంతిరుమల ఆచార్యులు చెన్నకేశవ
స్వామి వారి దగ్గర ద్రవిడ వేదం చదివే అయన—

౦||౦ పువిశాంటి వెంకటాచలం—౦/౩౦— ముదునూర్ల మృత్యుంజయుడు—

౦||౦౦||౦ వేడూరి శేషంభొట్లు—౦||— జంధ్యాల శేషంభొట్లు—

౧౫— శ్రీ స్వామివార్లకు పంచాంగం చెప్పి (గ్రామం నన్ను పైవారి వింతం చేసే భాగ

వతులు వుంన్నవి ౨తు— ౧౺ సంగీతపాఠకులకు —

7 ౦/=/౦ బాణమిట్టి వెంకట్రాయుడు— ౦/౨ వడిలవల్లి సీతారామయుడు—

౦||—||— నామమంచి తేలుల్లు చె శ్రాలు—౦/౨=౩= తంచర్ల వెంకయ్య—

౧= ౦||౪౦ భాగం వాండ్లకు—

౧౯౩—౮ శ్రీ స్వామివార్లకు సంవత్సరోత్సవాలు జరిగే దినములు—

మంచి ఉత్సవాలు ౧౬ శ్రీ వైకుంఠ ఏకాదశులు— శ్రీ మారి ధనుర్మాసం—

౧ సంవత్సరాది— ముని చవిత్రం—

౧ నాగేరుల శిష్టు— ముని ౧|౦ వేసులకు—

౧ నవరాత్రములు ౧ మకర సంక్రాంతి— శ్రీ ౧|౦ వాండ్లు— సెంన్నారు

౧ శ్రీరామనవమి— శా ౧|౦ నుంచే వులగారు—

౧ తెంబ్బి ఏకాదశి— మా|.౧/౦ వండెరాన్ని శనగలు—

౧ కార్తీక శు ౧౧— మం౦||౦ దీపివెలుతు—

౧ పవుర్ణమికి— చేమలు— తర్ల.

౧ మహాశివరాత్రి— మం౦||౦ కోర్టం వ భాగ వతులు బృష్టికి—

౧౬ వతలు— ౨౦ ఆకులు— ౧ సాంబ్రాణి

శే౦|| ఉపు ఇసరిత్తె పెద్దాన్న కాల్చె రు(మం౦||౦ భాగం వాండ్లకు భత్యం—

18 |యాత్ర కారంగా శివతైనములకు జరుగుతూ వున్న క్రమం

శ్రీ చెన్నకేశవస్వామివారి దేవాలయం దగ్గిర

రాజ్యలక్ష్మమ్మ వారి తులయం వెళ్ళుట — శ్రీ లింగస్వేశ్వరస్వామివారికి వత

దుస్త్ర యునవలు పొలం — పొలు ౧ —

౧౫౦

రివరుం అర్యా — —

కైమిన్నపోలు — గ్రామకంఠం పొలం పట్టరా భూంబందు —

గ్రామం న్వుతూర్పు భాగ — తుమ్మ ళ్ళు ౨౩ ౫౭౫౦కి —

యందు కుంటలు — ౧౫ గ్రామకంఠం —

౧ శ్రీపె ద్దిరాజు కుంట — ౦౫౦ పాతెలు ౨కి —

౧ దానికి యీశాన్య భాగమం — ౧/౩ ఆవేరు —

దుపల్లవతి కుంట — ౦౩౦౫౦ దేవాలయాలు ౧కి —

౦/౧౩ వనంతో టి —

దక్షిణం —

౧ పూరచెరువు — ౪౫౦ డొంకలు బావులు ౬కి

౧ దీనికి దక్షిణ భాగమం దునగొచెరువు — — ౭౫౦ చెవుళ్ళు — —

౬ ౫౦ చెరువు కుంటలు ౧౧కి —

౧ దీనికి నైరుతి భాగం మంగలపాని కుంట — ౨౩ ౫౭౧౦ గాంత —

పశ్చిమం కుంటలు — తత్వాంశిపాలం — —

౧ మాదిగె వాని ది. — ౧౧కి దేవబ్రాహ్మణ మాన్యాలు —

౧ దీనికి పశ్చిమం — ౬౭౦౧౭ శిపాలం — —

119 దీనికి పుత్తర భాగమందు గాల్లకుంట —

౧ దానికి పశ్చిమభాగమందు భూ
శనది తెలంపు ——

౩ ఉత్తరభాగం తెలంపు ——

౧ యాంచతునేని ~~...~~ గారి చెరువు తెలంపు

౧ దానికి వాయువ్యభాగమందు చెవ్వూరివారి తెలంపు —

౧ దానికి యీశాన్యభాగమందు బాన్లవారి తెలంపు ——

౧౨

యీగ్రామమందు పండేటి సస్యాసులు వం...

౧ జొన్నలు ——
౧ వారిగెలు ——
౧ పెసలు ——
౧ కందులు ——
౧ శనగలు ——
౧ ఉలవలు ——
౧ ఆళ్లు ——
౧ కొర్రలు ——
౧ సజ్జలు ——
౧ ఆముదాలు ——
౧ మిరియపుకాయలు ——
౧ ~~...~~ పొగాకు ——
౧ మినుములు ——
౧ లామిచెలు ——

౧౪

యీగ్రామములో వుండే కులాల వివరం—

౧ బ్రాహ్మణులు ౧ వెలమవారు ౧ కాపులు ౧ కమ్మవారు ౧ రెడ్డివారు ౧ బలిజలు ౧ కంసాలవాండ్లు ౧ గొల్లవాండ్లు ౧ కుమ్మరవాండ్లు ౧ చాకలవాండ్లు ~~...~~ ౧ మంగలవాండ్లు ౧ దూదేకులవాండ్లు ౧ యెరుకలవాండ్లు ౧ మాలవాండ్లు ౧ మాదిగెవాండ్లు——

ప్రమోదూత నామసంవత్సర ఆషాఢ బ॥ ౬ గురువారం ౧౧ జూలయి ఆన ౧౮—౧౧ సంవత్సరం గుమస్తా పుతిగొల్ల ముల్లయ్య వ్రా॥ ——

120 కైఫియ్యతు మం॥ నాగళ్లపర్శెవాని కొండ—

పూర్వం యిది కొద్దిపల్లెగా వుండేది చుట్టూ పట్టుగ్రామాదులవారు యీ పాటి చుట్టూ వున్న పొలం వ్యవసాయం చేసి మక్తా/వ్యవసాయం కాలము

లయుందు ఒక్కలవిడువపోవుచున్నప్పుడు నాగళ్లు అనిన యింపాటి మీదను
విడిచి పెద్దలవిడచేవారము. యీలాగున నిన్నదినము జరిగిన మీదట ఆసం
సాళ్లు అందరూయి కేవలం పూరు తప్పుడానకు వసతివిచారించి గ్రామం కట్టించి
సినారుగనుక వెనుకనిన్న మిత్తం పల్లనుంచి నిన్న యీగ్రామం నాగళ్ల అని నామ
కిత్తం వహించినది. శాలివాహన శకం ౧౧౬౪ శతంలగాయతు కేమారకా
కతీయుల్లు రుద్రదేవ మహారాజులుంగారు ప్రభుత్వంచేస్తూ వుండెరిగనుక
యీగ్రామ మందు. మారివారాదులు యు యమల్లేశ్వరుడు మాధవరాయుడు
అనే స్వామివార్లనేకు ఆలయములు ప్రతిష్టించి దేవతాప్రతిష్టలు చేసి సకల
వుత్సవములు జరిగించినారు. అంతరువాత రెడ్లు ప్రభుత్వానకు వచ్చిప్ర
భుత్వంచేసేయప్పుడు యీగ్రామం లోవుండే మారివార స్వామివారికి నిత్యో
మొదలయినవి
త్సవములు జరగగలందులకు. శ॥ ౧౨౩౦ ఇచ్చెను యిప్పించి. మల్లేశ్వరస్వా
మిమాధవరాయస్వామివార్లకు జరగగలవృత్తి వాడులకు వృత్తులు మ
కురచి యీగ్రామం దాయలంగాత దత్త అగ్రహారం సర్వమాన్యం శాలివాహ
నశకం ౧౨౭౦ శకమందు అనవోతరెడ్డిగారు బిచ్చె మల్లిసోమ
శాస్త్రులుగారికి, కుంభంపాటి రాండు సాస్త్రులుగారికి అలవణం అంతర
ంగా సర్వాగ్రహారంగా ధారాగ్రహీతం చేసినారు గనుక రెడ్డివారి అధికారం
మొదలుకొని వడ్డెకర్ణాటక ప్రభుత్వము లోనుగుంటుపల్లి భాస్కరుని
గారి ప్రభుత్వం వరకు వారి వంశీకులయిన వారి వంశీకులయిన అగ్రహా
రీకులు అనుభవిస్తూ వుండగా అగ్రహారం అనుభవించినారు. శ్రీ స్వామి
వార్లకు నిన్న పూర్వరాజులు చేసిన వసయములు వెళ్ళి వచ్చిన ఆదాయం

చేతను వుత్సవం జరిగిస్తూ వున్నారు వచ్చినారు ॥ తే ॥ మొంగలాయీల ప్రభుత్వ
121 ము వచ్చిన తరువాత అగ్రహారం జప్తు చేసి దేవస్థలములు యెంత్రేయినా
ము తీసికొని ఆలయములు విడ్చిపెట్టియించినారు గనుక అగ్రహారపు సంజ్ఞత
ప్పి కరలోకపు సంజ్ఞ యేర్పడె గనుక ఈ గ్రామం గ్రామ యజమానులయి వుంటూ వచ్చినా
రు। పోక ములదేశ ముఖిదేశపాండ్యాను జమీందారు మొదలైన బారామంది సర్దేశాయిదారు
లేర్పరచి ప్రభుత్వం చేసేటప్పుడు ఈ తాలూకాకు మల్రాజు వారు జమీందారులైనందు
న రాజా మల్రాజు సూరన్నగారు. రామరాయనింగారు, నరసింహరాయనింగారు సూ
గారు, రామరాయనింగారు ప్రభుత్వం చేసిన తర్వాతను వారి అనుజులైన రాజా వెంకట
నరసింహరాయనింగారు ప్రభుత్వానికి వచ్చి శ్లో ౧౧౬౦ ఫసలీలో పరాసువారు ముతుర్జా
న్నగరు పరగణాకు సర్వాధికారులు అయినందున బందరు వెళ్లి నౌరుంధారగారు . . .
. . . ధారదర్శనం చేసి తాలూకా తేరుగడ చేసుకొని గొప్పబహుమానం పొందితాలూ
కాలో ప్రవేశించి ప్రభుత్వం చేసేటప్పుడు ఈ గ్రామం కొత్తపల్లి అనంతరాజుగారికి ఇచ్చినందు
న ఆయన ఈ గ్రామానకు నైరుతిభాగమందు చెరువు వేయించి, ఈ గ్రామానకు వాయు
వ్యభాగమందు వనం వేయించి వెడ్డి కర్ణాటక ప్రభుత్వములలో ఈ స్థలమందు ప్ర
సిద్ధిగా వుంటి వున్న వారి హరనాథున్ని పునః ప్రతిష్ఠ చేయించవలెనని విచారించి వి
గ్రహం భూగతమై వుండె గనుక ఈ చెరువు హడుగున వున్న దిబ్బ తీయించి విగ్రహాన్ని తీసి ఆ
లయం కట్టించవలెనని ప్రయత్నం చేస్తే అనుకూలమైన దశకు నవులు కాకపోయె గనుక
ఆ హరిహరనాథునికి ప్రతిష్ఠ అయినది కాదు —.

అటువెనుక కొండ మంజులూరి కాపురస్థులైన నందిగామ వెరన్న
వే [illegible] వేలని యెన్నని పూర్వోక్తమైన మాధవరాయని వారి ఆలయం జీర్ణోద్ధారం —

చేయించి తారణసంవత్సరములో ప్రతిష్ఠచేసి అర్చనచెయ్యడానకు దీవి వెంకట్రామాచా
ర్యులనే విఖనసున్ని నియమించిరి గనుక స్వామివారికి నిత్యనైవేద్య దీపారాధనలు జరుగగ
లందులకు వినియోగార్థపరిచర్యలుజరగగలందులకు చేసిన వసతులు,

శ్రీ స్వామి వారికిన్ని. అర్చకులకున్ను—

౦౹= గిప్పగంతు రామాను... ౧౮-౦౹= ... ఆగ్నిత్రివిక్రమరు-

౦౧౦ ... వెంకటభట్లు- - --౦౪౦ -యనమంత్రి విస్సన్న.-

౦౪౦ వేమూరి రామలింగం-- ౧-- వేమూరి శేషావధానులు—.

ఇనాములు వుంచి స్వామివారి దగ్గర వేదపారాయణంచేసేటట్టున్ను
యుంచినారు. ౦౪౦ సంగీతపాఠకుడు భాగవతుల ఇమ్మన్నకున్ను—.

౦౪౦ స్వామివారికి పంచాంగంచెప్పగ్రామానికి కైంకర్యంచేసే భాగవతులపు
ల్లంభొట్లు- ౧-- కళావంతినేలకు. ౧॥ భజంత్రీలకు॥ ౨౪౦ అయినదేవుళ్లకు
బ్రాహ్మణ్యములకున్ను.. ౧। చెరువులకు ఇచ్చిన మాన్యాలు ప్రతిసంవత్సరం మరమ్మతుచే
యడానకు, ౧॥ కడ్లెపల్లి అనంతరాజుగారు తవ్వించిన చెరువు మరమ్మతు నిమిత్తం॥-.

.. . .. ఈగ్రామానకు తూర్పుభాగం అంబటిచెం..వేయించిన చెరువుకు—.

౨౪౦ . మరమ్మతు చెరువులకు చేయడానకు ఇచ్చిన ఇనాములు ౧౹౦ ఉభయం
కలిపి ౪౪౦ యెనిమిది తుంచెల్లము పాతికన్ను ఇనాములు ఇప్పించి సదరి కొంపసలిగారాయ
తు నరసారాయనింగారు దానక్షాత్రములయందు ప్రవీణులై వికారిసంవత్సరం వరకు మా
న్యాలున్ను జరిగించినారు॥— . ॥తత్పుత్రులైన రాయనింగారికి మారుద్దైనే పెదగుం
123 డారాయనింగారు ప్రభుతల్లానికి వచ్చి విక్రుతి సంవత్సరంలగాయతు శుభకృతు సంవత్సరం
వరకు వ్యవహారంచేస్తూ వున్నతదనంతరం పైనవ్రాసిన నరసారాయనింగారికి మారుద్దైన

జా వెంకటగుండారాయనింగారు తాలూకా సరంజాముకాని తిగనుక ఈపాంగడ్లవారి మంటు
లో చేరి వందున ప్రభుత్వం చేస్తూవుండిరి గనుక సాధారణసంవత్సరములో ఈగ్రామానికి
యజమాని అయిన కంభంపాటి కృష్ణమ్మ పూర్వోత్తరమైన మల్లేశ్వరస్వామి ఆలయంజీ
ర్ణోద్ధారం చేయించి స్వామివారిని పునఃప్రతిష్ఠ చేసి ఈదేవుని పూజించడానికి తుందు
ఆ బ్రాహ్మణ బ్రాహ్మణులకు పూజారిని నియమించి నిత్యనైవేద్యదీపారాధనలు జరగగలందులకు
మల్లేశ్వరస్వామి వారికి కు ౧౫౦ పొలము ఇనాం ఇప్పించి ఈదేవునికి వేదపారాయణ నృత్య
గీత వాద్యములు మొదలైనవి నిమోంతములు చేయడానికి మాధవరాయస్వామివారికి పూ
ర్వం వినియోగించినవారినే వినియోగించి ఇదివరకు ప్రభుత్వం చేస్తూవున్నారు॥

ఈ మాకులు - వెరశి చెరువులు కుంటలు - ఈగ్రామంలో వుండే చెరువులు —

౧॥ కల్లేపల్లి అనంతరాజుగారు గ్రామానకు నైరుతిభాగాన త్రవ్వించిన చెరువు ౧॥

౧॥ దీనికి ఉత్తరం యర్రచెరువు గండిపోయినది। ౧॥ ఈగ్రామానకు పశ్చిమందాక
లి వాని చెరువు। ఈగ్రామానికి తూర్పు ఈంబటివానికుంట.. . . . -

౧॥ ఈగ్రామానికి దక్షిణం కాల్వ పేరయకుంట అంటారు। దీని పేరు ముసలకుంటంటారు

౧॥ ఈగ్రామానికి పశ్చిమం చాకలివాని చింతతోట ॥౧॥ ఈగ్రామానికి వాయవ్యభా
గమందు మాలకల్లేపల్లి వారి తోట ౨॥ ఈరెండు చింతతోట కల్లేపల్లివారి తోట.

124 లో మాత్రం.. చెరువులు వున్నవి॥— . " గ్రామ - - - - పాళెలు వచ్చేరాలు —

కుంచెళ్లు ౧౦౦కి ౧। గ్రామ - తం౧ ౦౧= - - . . . ।

. . . . కు ౦౧= మండూరివారిపాలెం॥ - వెరశి ౧౫౦ — ఆవేరు —

౦౫౦ - వనంతోటలు - ౧॥ తోంకలు — ౨౦॥ బావులు ౨॥ చెరువులు ౫। — —

తతి మ్య 23। — ప్రజోత్పత్తినామసంవత్సర ఆషాఢ బ౬ గురువారం ౧౧

జూలై ౧౩సె ౧౮౧౧ సంవత్సరం॥—.

125 కైఫియ్యతు మౌజె గుళ్లపల్లి సంతుపులవట్టి తాలూకె సేపల్లె॥—.

పూర్వం ఈ స్థలమందు భైరవేశ్వరమనే పేరు కలిగిన పట్టణముగా వుండేది, ఈ పట్నానకు ఈశాన్యభాగమందు సోమేశ్వరస్వామిన్ని, ఇతనికి తూర్పుభాగమందు విఘ్నేశ్వరుడున్ను తూర్పుభాగమందు గోపాలస్వామిన్ని, పశ్చిమభాగమందు మూకలమ్మ, వాయువ్యభాగమందు మహంకాళి, ఉత్తరభాగమందు దుర్గభైరవుడు, ఈ యేడుగురున్ను ఈ పట్టణానకు సప్తకాపులు వుండురుగనుక మెట్టుకు భైరవుడు క్షేత్రపాలకుడుగా వుండును॥—.

